18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శుక్రవారం | 14 ఫిబ్రవరి 2025 | పేజీలు 13

## సైబర్ సేఫ్ అనంతపురం కోసం
# "సైబర్ సురక్ష"

**ఫిబ్రవరి 13 నుండీ 26 వ తేదీ వరకు సైబర్ మోసాలపై అవగాహన : ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం జెఎన్టీయూ ఆడిటోరియంలో గురువారం సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు వేగంగా విస్తరిస్తూ ప్రజల్ని విపత్తులోకి నెట్టేస్తున్నాయి. సాంకేతికత అభివృద్ధితో పాటు, సైబర్ నేరగాళ్లు కూడా తమ నైపుణ్యాలను పెంచు కుంటున్నారు. డేటా దొంగిలించడం, మోసపూరిత ఫోన్ కాల్స్, ఈమెయిల్ మోసాలు, సోషల్ మీడియాలో మోసాలు, బ్యాంకింగ్ డేటా దొంగిలించడం, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఫేక్ సైట్లు, సోషల్ మీడియాలో భయపెట్టే సందేశాలు పంపడం వంటి నేరాలు చాలా మందిని వలలో వేసుకుంటున్నాయి. ముఖ్యంగా, బలహీనమైన పాస్‌వర్డ్‌లు, అవగాహన లేకుండా క్లిక్ చేసే లింక్స్, మీ వ్యక్తిగత వివరాలను పంచు కోవడం వంటి చర్య లు సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్నాయి. ఈనేపథ్యంలో జిల్లాలోని ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిరక్షరాస్యుల నుండి ఉన్నత చదువులు చదివిన వారి వరకు సైబర్ మోసాలపై అవగాహన తేవాలని సంకల్పించాం. సైబర్ సేఫ్ అనంతపురం కోసం "సైబర్ సురక్ష"

మిగతా 2లో

## పురపాలక పరిపాలన శాఖలో లంచావతారం...

**ఏడి స్థాయిలో చిరు ఉద్యోగులను మింగేస్తున్న తిమింగలం...**

**సాధారణ బదిలీల్లో రూ. కోట్లు దోచేసిన అధికారి...**

హై క్యాడర్.. చీప్ మెంటాలిటీ అన్న సూక్తి అతికినట్టు సరిపోతుంది.. అనంతపురం పురపాలక పరిపాలన శాఖలో పనిచేస్తున్న రాజ ది చీట్‌కు. ఔను.. మీరు చదువుతున్నది ముమ్మాటికి నిజమే.

అనంతపురం పురపాలక శాఖ పరిపాలన విభాగంలో ఉన్నత ఉద్యోగిగా పనిచేస్తున్న ఆ అధికారి చిన్న స్థాయి ఉద్యోగులను పట్టిపీడిస్తూ.. తన గల్లాపెట్టి నింపుకుంటున్నా డు.




# రాజా ది చీట్..

**ఎలా అయితే పాము తాను పెట్టిన గుడ్లను తానే తింటుందో..!! అచ్చం అలానే.. ఆ మాటకొస్తే లంచం రుచిమరిగి ధన దాహంతో కళ్ళు మూసుకుపోయి తన సొంత శాఖ అధికార సిబ్బందినే లంచాల రూపంలో మింగేస్తున్న ఓ అధికారి కథలోని మొదటి భాగం ఇది. మరో కథనంలో పక్క ఆధారాలతో మరిన్ని ఆసక్తికర విషయాలు పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**

ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్

పాత ప్రభుత్వం మారిన తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పురపాలక శాఖలో క్షేత్రస్థాయిలో బదిలీలు చోటుచేసుకున్నాయి. దీన్నే ఆదాయ వనరుగా మార్చుకున్న ఆ అధికారి తన వక్రబుద్ధికి పదును పెట్టాడు. 2024 ఆగస్టు మాసంలో సాధారణ బదిలీల్లో భాగంగా 89 మంది సీనియర్ అసిస్టెంట్ లు, 40 మంది జూనియర్ అసిస్టెంట్లు, 20 మంది బిల్ కలెక్టర్లు, 20 మంది జూనియర్ అకౌంటెంట్లు, సీనియర్ అకౌంటెంట్ లో దాదాపు 170 మందికి పైగా బదిలీ అయ్యారు.



వీరంద్ రిని బదిలీ చేసే ప్రక్రియలో ఎడి స్థాయిలోని ఈ అధికారి నాకేంటి.. అంటూ మెలిక పెట్టాడు. ధన వస్తు రూపంలో తనను సంతృప్తి పరిస్తే తప్ప మీరు అనుకున్న స్థానాలకు వెళ్ళనివ్వనని తెగేసి చెప్పాడు. అంతే ఇంకేముంది ఆయా అధికారి సిబ్బంది డేటా తెప్పించుకుని వారిని వాట్సప్ కాల్ ద్వారా డిమాండ్ చేయడం తోపాటు వేధించడం మొదలుపెట్టాడు.

03



# క్రమబద్ధీకరణ పథకం

## తొలి దరఖాస్తుదారురాలి ఇంటిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ పథకం కింద ఇంటి పట్టా మంజూరుకు చర్యలు : జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ పథకం కింద ఇంటి పట్టా మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. అనంతపురం రూరల్ పరిధిలోని కక్కలపల్లి గ్రామంలో క్రమబద్ధీకరణ పథకం - 2025 క్రింద దరఖాస్తు చేసుకున్న మేకల మేరి లబ్ధిదారురాలి ఇంటికి వెళ్లి నేరుగా పరిశీలించి జిల్లా కలెక్టర్ వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సదురు లబ్ధిదారురాలితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు నంబరు 30, తేదీ: 29.01.2025 న ప్రభుత్వం జారీ చేసిన క్రమబద్ధీకరణ పథకం - 2025

మిగతా 2లో

## ఓ తెలుగు సీరియల్ లా కొనసాగుతున్న..
# అక్రమ మట్టి రవాణా

**అక్రమ మట్టి తరలిస్తున్న అధికారులు రాకపోతే ఎవరికి చెప్పుకోవాలి**



పరిగి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇంకా ఎక్కువగా మేమే నాయకులు పరిగి మండలం అంతా మా కనుసైగల్లోనే ఉంది అక్రమ ఇసుక అక్రమ మట్టి అంతా మా ఇష్టం. వీళ్ళు పగటిపూట ఎక్కడెక్కడ తిరిగినా రాత్రి అయితే మాత్రం వీరి ఆహారం మాత్రం వదులుకోరు 5, 6 సంవత్సరాల నుంచి చీకటి సామ్రాజ్యం నడుస్తూనే ఉంది.

**మండలంలో అక్రమ మట్టి తరలిస్తున్న సమస్యను ఎన్నోసార్లు అధికారుల దృష్టికి జై భీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు ఉటుకూర్ నాగరాజు తీసుకువెళ్లిన దానికి సంబంధించిన అధికారులు రాకపోతే ఈ సమస్య ఎవరికి చెప్పుకోవాలి అని అసహనం వ్యక్తం చేశారు. పరిగి మండలంలో అక్రమ మట్టి క్రమం తప్పకుండా తరలిస్తున్నారు..**



03

### నేటి నుండి బూదిగుమ్మ శ్రీ హనుమంతరాయ స్వామి
# రథోత్సవం..
## మూడు రోజులపాటు తిరునాళ్లు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శ్రీరామ రామ రామేతి: రమే రామే మనోరమే సహస్రనామతతుల్యం వానరయ్ఘుధ ముఖ్యం శ్రీరామదూతం శిరసానమామి మనోజనం మారుత తుల్యవేగం జితేంద్రయం బుద్ధిమాతం వాతాత్యజం వానరయూద ముఖ్యం శ్రీరామదూతం శిరసానమామి: మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో వెలసిన బూదిగుమ్మ శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవము శ్రీ క్రోది నామ సంవత్సరం మాఘ బహుళ విదియ 14వ తేదీ శుక్రవారం మొదలు 16వ తేదీ ఆదివారం వరకు కార్యక్రమాలు జరుగుతాయని కార్యనిర్వహణాధికారి అక్కిరెడ్డి, చైర్మన్లు ఏరి స్వామి, శివశంకరయ్య పురోహితులు జ్ఞానేశ్వర్ స్వామి వాసుదేవరావు, సలహాదారుడు మురళీకృష్ణ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 14వ తేదీ శుక్రవారం మాఘ బహుళ విధియ ఉదయం శ్రీవారికి వేకు జామున శుద్ధోదక స్నానం, పంచామృతాభిషేకాలు, అలంకారణముల అష్టోత్తర కుంకమర్చనలు, హనుమాన్ చాలీస పారాయణం, నివేదన మహా మంగళహారతి

మిగతా 2లో

# వాహన తనిఖీలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యం లో వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్,శింగనమల సీఐ కౌలుట్లయ్య ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు చేపట్టామని తెలియజేశారు. రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతీ ఒక్కరూపాటించాలని వాహన చోదకులను పోలీసులు కోరారు. వాహనాల తనిఖీ చేపట్టి రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించామని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్టు ధరించని వారిపై... త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిదంబరయ్య, కానిస్టేబుల్ ధను మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి బూదిగుమ్మ శ్రీ హనుమంతరాయ స్వామి రథోత్సవ వేడుకలు



▸▸ మొదటి పేజీ తరువాయి

తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించబడును. ఉదయం 9 గంటలకు శ్రీ సీతారముల కళ్యాణోత్సవం జరుగును సాయంత్రం శ్రీ స్వామివారికి ప్రదోష కాలపూజ, కుంకుమార్చన, పుష్పార్చనలు, రాత్రికి నివేదన తీర్థప్రసాద్వినియోగం నిర్వహించబడును. 15వ తేదీ శనివారం వేకువ జామున గంగ పూజ, గోపూజ శ్రీవారికి శుద్ధోదక, పంచామృత అభిషేకములు, అలంకరణ, కుంకుమార్చన, పుష్పారచన, శ్రీవారి దర్శనం నివేదన తీర్థప్రసాద వినియోగం సాయంకాలం ప్రదోషకాలపూజ, శ్రీవారి పల్లకి సేవా, గరుడ స్తంభ దీపారాధన 4:30 నిమిషాలకు మధ్య రథోత్సవము అలంకరణ, రథము లాగడం నిర్వహించబడును. 16వ తేదీ ఆదివారం ఉదయం ప్రాత: కాల పూజ, శ్రీవారికి అభిషేకం, దర్శనం, నివేదన తీర్థ ప్రసాద వినియోగం, భక్తులకుశ్రీవారి దర్శనం, తిరునాళ్లు నిర్వహించబడును. 15వ నుండి 16 వ తేదీ రెండు రోజులు ఉదయం నుండి సాయంత్రం వరకు సుందరకాండ పారాయణ నిర్వహించబడును. 15వ తేదీ శనివారం ఉదయం దేవస్థానం వారిచే, సాయంత్రం బళ్లారి వెన్నుపూసల కుటుంబ సభ్యులచే అన్నదాన కార్యక్రమం, అలాగే ఆదివారం ఉదయం రాళ్లపల్లి మనోజ్ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రాళ్లపల్లి అనంతయ్య సిప్లాన్ గ్రూప్ చైర్మన్ వారిచే అన్నదానం నిర్వహించబడును. ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# క్రమబద్ధీకరణ పథకం

▸▸ మొదటి పేజీ తరువాయి

(రెగ్యులరైజేషన్ స్కీం - 2025) కింద ఆక్షేపణ లేని ప్రభుత్వ భూముల్లో ఆక్రమించుకుని ఇల్లు కట్టుకున్న వారు ఎవరైనా ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకుంటే క్రమబద్ధీకరించి సంబంధించిన దరఖాస్తుదారుడికి ఇంటి పట్టాను మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ పథకం కింద దారిద్ర రేఖకు దిగువన ఉండి 150 చదరపు గజాలు (స్క్వేర్ యార్డ్స్) లోపు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని ఇల్లు కట్టుకున్న వారికి ఉచితంగా క్రమబద్ధీకరణ చేసి ఇంటి పట్టా మంజూరు చేస్తుందన్నారు. ఆ జీవో మేరకు జిల్లాలో అనంతపురం రూరల్ పరిధిలోని కక్కలపల్లి గ్రామానికి చెందిన మేకల మేరి అనే లబ్ధిదారురాలు క్రమబద్ధీకరణ పథకం - 2025 కింద తొలి దరఖాస్తు చేసుకుంది. గురువారం సాయంత్రం క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ లబ్ధిదారురాలి ఇంటి వద్దకు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలన చేశారు. సంబంధిత లబ్ధిదారురాలు 72.6 చదరపు గజాలలో నిర్మించుకున్నట్లు లబ్ధిదారురాలు జిల్లా కలెక్టర్ కు తెలిపింది. తాను, తన కోడలు, తమ కుటుంబ సభ్యులు సుమారు 3 లక్షల 60 వేల రూపాయలు అప్పుగా తీసుకుని గృహాన్ని నిర్మించుకున్నట్లు తెలిపింది. 150 చదరపు గజాల ప్రభుత్వ స్థలానికి పైబడి ఆక్రమించుకుని, నివాసం ఏర్పరచుకొని ఉంటే అలాంటి వారు 15 శాతం నుంచి 200 శాతం వరకు మార్కెట్ ధర ను చెల్లిస్తే క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరిం చారు. లబ్ధిదారురాలి దరఖాస్తును ఫారం2లో పేర్కొన్న వివరాలన్నింటిని జిల్లా కలెక్టర్ అక్కడిక్కడే విఆర్ఓతో నమోదు చేయించారు. ఈ సందర్భంగా తాము అన్ని విధాలా పరిశీలించడం జరిగిందని, నిబంధనల మేరకే భూమి ఉందని తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఇందులో భాగంగా గ్రామ మ్యాప్ ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలోని కాలువను సబ్ డివిజన్ చేయాలని, సబ్ డివిజన్ చేసిన తర్వాతనే క్రమబద్ధీకరణ చేయాల్సి ఉంటుందని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, తహసీల్దార్ మోహన్ కుమార్, ఆర్ఐ సందీప్, మండల సర్వేయర్ బండి రఘునాథ్, పంచాయతీ కార్యదర్శి హీదయతుల్లా, విఆర్ఓ, పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

## సైబర్ సేఫ్ అనంతపురం కోసం

# “సైబర్ సురక్ష”

▸▸ మొదటి పేజీ తరువాయి

(మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. మూడు డిజిటల్ వ్యాన్లను జిల్లా వ్యాప్తంగా 15 రోజుల పాటు తిప్పనున్నాం. సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, ఎన్ని రూపాల్లో సైబర్ మోసాలు జరుగుతాయి... వీటికి అడ్డుకట్ట వేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు యాప్ సిములేటర్స్ ద్వారా తెలియజేస్తాం. అంతేకాకుండా... ఆటోల్లో ఆడియో వాయిస్ ప్లే చేసి ఇళ్లల్లో ఉంటున్న వారిలో సైతం చైతన్యం తెస్తాం. రద్దీ ప్రంతాలు, పాఠశాలలు/కళాశాలల వద్ద సైబర్ అవేర్నెస్ పోస్టర్లను అతికిస్తాం. పోలీసు సిబ్బందిని ఆయా పరిధుల్లోని విద్యా సంస్థలకు పంపి విద్యార్థులను సైబర్ వలంటీర్లుగా నమోదు చేయించి తద్వారా ఆయా కుటుంబాలలో సైబర్ మోసాలపై అవగాహన తీసుకొస్తాం. కళాశాలలు, బ్యాంకు అధికారులు, విద్యార్థులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, ఎన్జీవో మరియు మీడియా ప్రతినిధులను భాగస్వామ్యులను చేసుకుంటున్నాం. ముందుగా... వీరందరికీ సైబర్ నేరాలపై అవగాహన చేసి తద్వారా ప్రజలకు అవగాహన చేయాలని భావించాం. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సైబర్ క్రైం పోర్టర్ ఎన్సిఆర్పిలో సైబర్ వలంటీర్ గా నమోదు చేసుకోవాలన్నారు. సాధారణంగా జరిగే చిన్న చిన్న చోరుల నుండీ అతి పెద్ద దోపిడీల వరకు జిల్లా ప్రజలు ఏడాదిలో రూ. 5 కోట్లు సొమ్ము పోగోట్టుకుంటే... అదే సైబర్ నేరాలలో గత 2 ఏళ్లలో సుమారు రూ 53 కోట్లు పోగొట్టుకున్నారు. ఈనేపథ్యంలో ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన, అప్రమత్తత అవసరం.

**సైబర్ నేరాలపై యాప్ సిములేటర్ల ద్వారా అవగాహన... నియంత్రణకు జాగ్రత్తలు :** అవగాహన లేకపోవడం...అత్యాశ, అమాయకత్వం వల్ల ప్రజలు ఎలా సైబర్ నేరాల ఉచ్చులో పడతారో పూసగుచ్చినట్లు వివరించారు. సైబర్ క్రైం ఏఏ కోణాల్లో జరుగుతాయి, వాటిని నిరోధించాలంటే ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన చేశారు. ముఖ్యంగా ... డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ ,



ఇన్వెస్ట్మెంట్ / క్రిప్టో/ స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్/ యుపిఐ ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్ / టాస్క్ /జాబ్ ఫ్రాడ్ ... ఎపికె/ లింక్ / మెసేజీ ఫ్రాడ్... ఎఇపిఎస్ ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై ప్రొజెక్టర్ ద్వారా చూయించి వివరించారు. జిల్లాలో ఇటీవల చోటు చేసుకున్న సైబర్ నేరాలతో ప్రజలు మోసపోయిన ఘటనలను మరియు అవగాహన కల్గిఉన్న ప్రజలు బాధితులుగా మిగలకుండా ధైర్యంగా ఎదుర్కొని ఎలా సేఫ్ అయ్యారో ప్రొజెక్టర్ లో వీడియో, ఆడియోల ద్వారా ఉదహరించారు.

**డిజిటల్ అరెస్ట్ ... ఒక బూటకం :** సైబర్ నేరగాళ్ళు మొదటగా మన ఇన్ఫర్మేషన్ ను సోషల్ మీడియా/డేటా బేస్/వేరే ఏదైనా పద్ధతుల నుండి కలెక్ట్ చేసుకుంటారు. సైబర్ నేరగాళ్ళు మొదటగా మనకు కాల్ చేసి మీ మీద ఒక పార్సెల్ వేరే దేశంకు బుక్ అయింది అందులో నిషేధిత మాదక ద్రవ్యాలు వున్నాయి అందుకు సంబంధించిన ఎవిడెన్స్ మా దగ్గర వున్నవి మీ మీద కేసు రిజిస్టర్ చేయడం జరిగింది అని చెప్పుతారు.

సైబర్ నేరగాళ్ళు నేరుగా వీడియో కాల్ చేసి బ్యాక్ గ్రౌండ్ లో నిజమైన పోలీస్ లు లాగే నమ్మేలా చేస్తారు.

ఈకార్యక్రమంలో జెఎన్టీయు వైస్ ఛాన్సలర్ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, ఎస్బీఐ రీజినల్ మేనేజర్ రమేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ నరసింగరావు, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు షేక్ జాకీర్ ,ధరణీ కిశోర్, క్రాంతికుమార్, రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శాంతిలాల్, కనుమూరి సాయినాథ్, టెక్నాలజీస్ ఎం.డి మణికంఠ గౌతమ్, పోలీసు అధికారులు, జెఎన్టీయు అధికారులు, నగరంలోని వివిధ కళాశాలలు, బ్యాంకు అధికారులు, విద్యార్థులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, ఎన్జీవో మరియు మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శివమాలాదారులకు విరాళం



రాయదుర్గం, మేజర్ న్యూస్ : అన్నసంతర్పణకు విరాళం ఇవ్వాలని శివమాలా ధారులు కోరగా, అందుకు స్పందించిన వాల్మీకి సేవాసమితి అధ్యక్షులు బండి కిష్టప్ప గురువారం తన స్వగృహంలో శివమాలాధారులకు రూ.5,100 లు విరాళంగా అందజేశారు. టీచర్స్ కాలనీలో వెలసిన శ్రీ ఓంకారేశ్వర దేవస్థానంలో శివమాలా దీక్ష కొనసాగిస్తున్న శివస్వాములు ఈనెల 17 న మండల పూజ నిర్వహిస్తున్న సందర్భంగా ఆయన విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలాధారణలో ఉన్న భక్తులు దేవాంశ సంభూతులని నియమ నిష్టలతో మాలాధారణ ముగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు, మీడియా సలహాదారులు హనుమంతరాయుడు, మాలాధారణ శివస్వాములు రవి, కిరణ్, నారాయణ రెడ్డి, కిరణ్ కుమార్, చిత్తయ్య, తుకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పేరు చెరువు నుండి తూము ద్వారా నాగిరెడ్డిపల్లికి నీరు విడుదల

### పయ్యావుల సోదరులకు రుణపడి ఉంటాం నాగిరెడ్డిపల్లి రైతులు ప్రజలు హర్షం



కూడేరు, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం ఈ పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామమునకు, ఇప్పేరు చెరువు నుండి తూము ద్వారా గురువారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి సూచనల మేరకు ఇప్పేరు చెరువు నుండి నీరును విడుదల చేశారు, ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లి రైతులు ప్రజలు మాట్లాడుతూ ఎప్పుడో తాతలు నాటి కాలము నాడు చెరువు నుండి నాగిరెడ్డిపల్లికి నీరు వచ్చేవని, చెరువు నుండి నీరు వస్తే బోరు బాయిలు సతమవుతాయని, పశువులు గొర్రెలకు త్రాగునీరు పుష్కలంగా ఉంటుందని, అలాగే నాగిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజలకు తాగునీటి సమస్య కూడా తగ్గుతుందని వారు విలేకరులకు తెలియజేశారు, కొన్ని సంవత్సరాల తర్వాత ఇప్పేరు చెరువు నుండి నాగిరెడ్డిపల్లి కి నీరు విడుదల చేసిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవకు పయ్యావుల శ్రీనివాసులకు, శ్రీధర్ చౌదరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిప్పు అంటుకొని పశుగ్రాసం దగ్ధం

### రూ.5లక్షలు నష్టపోయిన ఐదు మంది రైతులు



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని అనగానదొడ్డి గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో విలువైన పశుగ్రాసం (గడ్డి వాములు) దగ్ధం కావడంతో ఐదు మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. గ్రామానికి చెందిన పి.రామాంజినేయులు, పి.కిట్టయ్య, పి పురుషోత్తం, రాజగోపాల్, రాముడు కు సంబంధించిన వేరుశనగ వరిగడ్డి కంది పోట్టు గల పశుగ్రాసం రైతులకు చెందిన దొడ్డిలో పశువుల మోత కొసం భద్రపరుచుకున్నారు. కాగా గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో వాము దొడ్డిలో ఉన్న ఐదు మంది రైతులు గడ్డి పూర్తిగా కాలిపోయిందన్నారు. అగ్నిమాపక కేంద్రం కు సమాచారం అందించిన సరైన సమయంలో ఫైర్ ఇంజన్ రాకపోవడంతో పశుగ్రాసాన్ని కాపాడుకోలేకపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సుమారు రూ.5లక్షలు వరకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. అధికారులు పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి తమను ఆదుకోవాలన్నారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ రైతులతో ఫోన్ లో మాట్లాడి అధైరపడొద్దు మీకు జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామన్నారు.

# దళారులను నమ్మి మోసపోతున్నాము...

### పప్పు శనగకు కనీసం మద్దతు ధర రూ.7వేలు కల్పించాలి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలం నందు నల్లరేగడి భూముల గల రైతులు పండించిన పప్పు సెనగ కు కనీస మద్దతు ధర 7వేలు రూపాయిలు కల్పించాలని వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ కి ఆయా గ్రామాల రైతులు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని పప్పు శనగ కనీసం 7 వేలు రూపాయలు గిట్టుబాటు ధర ప్రకటించాలని అలాగే ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోయినా మద్దతు లేకపోయినా దళారులు నమ్మి పంట నష్టపోతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కే తిప్పేస్వామి, కిసాన్ మోర్చా అధ్యక్షులు విజయ్ కుమార్, కే చిక్కన్న, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఏ తిప్పారెడ్డి, సీనియర్ నాయకులు మీసాల రవి, హనుమంత రెడ్డి, నాగభూషణ గౌడు, క్రాంతి కుమార్ యాదవ్, సంతోష్ కుమార్, బజరంగదళ్ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఓ తెలుగు సీరియల్ లా కొనసాగుతున్న...

# అక్రమ మట్టి రవాణా

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇంకో విచిత్రం ఏమిటంటే మండల కేంద్రంలో వీరిని చూడడానికి ఎంతో కరుణ దయ నిండి ఉంటాయి ఏ పార్టీ వారు అధికారంలోకి వస్తే వాళ్ల ఎమ్మెల్యే ఎంపీలకు గజమాలతో పుష్పగుచ్చాలు శాలువా కప్పి వాళ్ళ నిజాయితీ భక్తిని తెలియజేస్తారు అదేవిధంగా వీళ్ళు మహాత్మ గాంధీ అంబేద్కర్ పొట్టి శ్రీరాములు భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర అమరవీరుల చిత్రపటాలకు గులాబీలతో జయంతి వర్ధంతి కూడా నిర్వహిస్తారు. ఇలాంటి నాయకులు మామూలు మనుషులు కన్నా ఇంకా మామూలుగా ఉన్నారు వారిలో ఉన్న రెండో ముఖాన్ని ఎవరు కనిపెట్టలేరు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజలు మా గ్రామాల్లో కూడా ఇలాంటి మంచి నాయకులు ఉండాలి అనుకొని గృహాలకు వెళ్ళిపోతారు అర్ధరాత్రి సమయంలో వినిపించే శబ్దాలు ఏంటని చూస్తే రాత్రిలో వీరు కొనసాగించే చీకటి వ్యాపారం చూసి ఇటుక బట్టీలకు తరలిస్తున్న మట్టిని మండలంలో ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు ఉదయం ఎప్పటిలాగే ప్రజలతో కలిసిపోయి కాఫీ తాగి వెళ్ళిపోతారు విషయానికొస్తే పరిగి మండలంలో ఇటుక బట్టీలు ఎక్కువగా వెలిసాయి వెలుస్తూనే ఉన్నాయి.

మండలంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇటుక బట్టీలు ఏర్పాటు చేసుకుంటే చాలు వారికి కావలసిన మట్టిని ఇసుకను దగ్గరుండి మరి తరలించడం ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇసుక బట్టీల వైపు మాత్రం అధికారులు కానీ నాయకుల గానీ పట్టించుకోరు. ఎలాంటి నాయకులు అయినా బోల్తా కొట్టించడంలో వీరికి మించిన ఘనులు లేరు అనే విధంగా మంచి మంచి రాజకీయ నాయకుల పరిచయాలు అండదండలు ఏర్పాటు చేసుకున్నారు చేసుకుంటునే ఉన్నారు ఇంత అక్రమ మాట్టి తరలిస్తున్న వారిపై ఎన్ని కేసులు ఉన్నాయో లేదో కూడా ఎవరికీ తెలియదు ఇటుక బట్టీల దగ్గర అక్రమంగా తరలించిన మట్టిని పరిశీలించి చర్యలు తీసుకునే అధికారులే అసలుకే లేరు అంటూ మండల వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.

## రైతులకు 9 గంటల పగలు కరెంట్ ఇచ్చేందుకు కృషి - ట్రాన్స్కో ఈఈ



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని విద్యుత్ కేంద్ర కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ట్రాన్స్కో ఈఈ జేవి రమేష్ అనంతరం ఆఫీస్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాన్స్కో ఈఈ జెవి రమేష్ మాట్లాడుతూ రైతులకు 9 గంటలకు పగలు కరెంటు ఇచ్చే విషయంలో సాధ్యా సాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అంతేగాక రైతులకు ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. 33 కే వి లైను లోడు పడకుండా చూడాలన్నారు. ప్రతి గ్రామానికి త్రీ పేస్ కరెంటు ఇవ్వడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం పవర్ మేంటెనెస్ తోపాటు ఎస్టిమేట్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఈఈ జెవి రమేష్, అసిస్టెంట్ జేఈ సుధీర్, డిఈ రఘు, కూడేరు ఏఈ గౌస్ మోయినుద్దీన్, లైన్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, శేఖర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్లు, రేషన్ కార్డులు, హౌసింగ్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టండి

**సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలు**

**సచివాలయ అడ్మిన్లతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక సమావేశం**

**సచివాలయ సిబ్బంది కచ్చితంగా సమయానికి రావాల్సిందే**

**గతంలో ఏం జరిగిందన్నది అనవసరం..ఇప్పుడు పని చేయకపోతే చర్యలు తప్పవు**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం నగరంలో సచివాలయ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన సచివాలయ అడ్మిన్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి తో పాటు ఇతర ఉన్నతాధికారులంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యల గురించి ప్రస్తావించారు. చాలా చోట్ల సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండడం లేదన్నారు. సమస్యల గురించి ప్రస్తావిస్తే అక్కడ సచివాలయ సిబ్బంది సమాధానం చెప్పలేకపోతున్నారన్నారు. ఎవరు సమయానికి రావడం లేదన్నారు. ప్రతి డివిజన్లోనూ సచివాలయ సిబ్బంది మీద ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఫీల్డ్ లో వెళ్లే సిబ్బంది కచ్చితంగా మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. అన్ని కాలనీల్లో శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. సిబ్బందితో సమన్వయం చేసుకునే బాధ్యత సచివాలయ అడ్మిన్ తీసుకోవాలన్నారు. తాను ఎక్కడికి వెళ్లినా పింఛన్లు, రేషన్ కార్డులు, హౌసింగ్ సమస్యలు చెబుతున్నారని అసలు ఎవరెవరికి పింఛన్లు రావడం లేదు.. రేషన్ కార్డులు లేవు.. ఇల్లు లేవు అన్న వివరాల గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. గతంలో ఏం జరిగిందన్నది తనకి అనవసరమని.. ఇప్పటినుంచి సరిగా పనిచేయకపోతే చర్యలు తప్పవన్నారు. సచివాలయ సిబ్బంది వీధుల్లో బాగా పనిచేస్తే వారికి తగిన గుర్తింపు కూడా ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

## కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీలో... అవకతవకల కేసులో ముగ్గురి అరెస్ట్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీల పని చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడి రూ.56,62,940లక్షలు కంపెనీకి నష్టం కలిగించారన్న కేసులో ఐదు మంది పై కేసు నమోదు చేయగా ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది తెలిపారు. అర్బన్ సీఐ మహానంది ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడుతో కలిసి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి కేసు వివరాలను వెల్లడించారు. పట్టణములోని కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీలో పనిచేసే మేనేజర్ ప్రశాంత్ మరో నలుగురు తో కలిసి అవకతవకలకు పాల్పడి కంపెనీకి రూ.56,62,940 లక్షల నష్టం కలగజేసినట్లు ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగి కె. తిరుపాల్ ఫిర్యాదు మేరకు ఐదు మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఫైనాన్స్ కంపెనీలో నకిలీ ఖాతాలు సృష్టించి, నకిలీ బంగారానికి లోన్ లను మంజూరు చేసి నగదును వారి స్వలాభం కోసం వాడేసినట్లు వారిపై అభియోగం నమోదైనట్లు తెలిపారు. నిందితులు కూడేరు మండలం మరుట్ల మూడవ కాలనీ కి చెందిన పల్లా ప్రశాంత్, ఉరవకొండ పట్టణం నెహ్రూ నగర్ కాలనీకి చెందిన చాకలి వెంకటేష్, తాడిపత్రి రజక స్ట్రీట్ కు చెందిన సాయి గారి రామాంజనేయులు ను మండలంలోని చిన్న ముష్టూర్ క్రాస్ వద్ద అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ అయిన నిందితులను ఉరవకొండ కోర్టుకు హాజరు పరిచినట్లు అర్బన్ సీఐ మహానంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడదెబ్బ పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామస్తులు వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ తెలిపారు. గురువారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాయపల్లి లో గ్రామస్తులకు వడదెబ్బ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి ఎండలు ప్రారంభంలోనే మండుతున్నందున బయట తిరగడం వల్ల వడదెబ్బ సోకుతుందని సూచించారు. గ్రామస్తులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట ఎండలో తిరగరాదని తెలిపారు. ఆరు బయట ఎక్కువ సమయం పని చేయడం వల్ల వడదెబ్బ తగులుతుందని గుర్తు చేశారు. తల తిరగడం, తీవ్రమైన తలనొప్పి, నీరసం, జ్వరం మగతగా ఉండడం, నాలుక ఎండిపోవడం, స్పృహ కోల్పోవడం,అధికంగా దాహం వేయడం వంటి లక్షణాలు వడదెబ్బకు సూచనలుగా గుర్తు చేశారు. ఎండాకాలంలో జనం బయటకు వెళ్ళవలసి వస్తే కాలికి చెప్పులు ధరించి, గొడుగు వాడాలని, నీరు అందుబాటులో ఉంచుకోవాలని, మద్యపానం, ధూమపానం, మసాలా ఆహారపు అలవాట్లు మానుకోవాలని దిశా నిర్దేశం చేశారు. నల్లటి దుస్తులు ధరించరాదని, తలకు టోపీ లేదా తలపాగా ధరించి బయటకు వెళ్లాలని చెప్పారు. గ్రామంలో వడదెబ్బ అవగాహన ర్యాలీ నిర్వహించి, సంబంధిత కరపత్రాలను పంపిణీ చేశారు. అందుకు ముందు గ్రామానికి చెందిన రామ్మోహన్ రెడ్డి వడదెబ్బతో మృతి చెందినట్లు ( 2025 ఫిబ్రవరి 13) వచ్చిన సమాచారం మేరకు డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆరోగ్య సిబ్బందితో కలిసి మృతుని ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతుని కుటుంబ సభ్యుల వివరణ మేరకు అతడు గుండెపోటుతో మరణించినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చి పై అధికారులకు నివేదించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శేఖర్, హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేష్, సిహెచ్ఓ రూప, ఏఎన్ఎం సలీమా, ఆశాలు పాల్గొన్నారు.

## రాజ ది చీట్...



▸▸ మొదటి పేజీ తరువాయి

ఏడి స్థాయి అధికారిని ఎదిరించలేక ఆయన అడిగిన మొత్తం ఆయన చెప్పిన ఇతరుల ఖాతాల్లోకి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా జమ చేయడంతో పాటు నగదురుపేనా కూడా సమర్పించుకున్నట్లు అనేకమంది బాహటంగానే వాపోతున్నారు. అనంతపురం రీజన్ పరిధిలో జరిగిన ఈ బదిలీల్లో ఈ ఎడి ఒక్కొక్కరితో లక్ష నుంచి ఐదు లక్షల వరకు వసూలు చేసినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఈ లెక్కన దాదాపు మూ డు కోట్ల రూపాయల వరకు ఈయన కేవలం బదిలీల రూపంలోనే బోంచేసాడు. ఇక్కడ మరో ట్విస్ట్ ఏమిటంటే ఎవరైతే అధిక మొత్తంలో తనకు ముడుపులు చెల్లించుకున్నారో వారికి సీనియార్టీ లేకపోయినా.. కావలసిన చోటికి బదిలీలు జరిగిపోయాయి. సీనియార్టీ ఉన్నప్పటికీ అడిగిన మొత్తం ఇవ్వలేని ఉద్యోగులకు బదిలీల్లో తీవ్ర అన్యాయమే జరిగిందని పురపాలక శాఖ ఉద్యోగులు వాపోతున్నారు. ఈ విషయం బయటికి పొక్కితే మీ కథ చూసేంతవరకు వదిలిపెట్టనని వారిని బెదిరించడంతో అనేకమంది ఉద్యోగులు ఈ అధికారి బాగోతం గురించి చెప్పేందుకు వెనకడుగు వేస్తున్నారు. పురపాలక శాఖ ఉన్నతాధికారులు ఈ అధికారిపై విచారణ చేస్తే మరిన్ని అవినీతి అక్రమాలకు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## అంతర్జాతీయ స్కేటింగ్ పోటీలకు అమీన్ తాజ్ ఎంపిక..

**మహారాష్ట్ర జాతీయస్థాయి పోటీల్లో విశేష ప్రతిభ**

**కాంస్య, వెండి పతకాలు కైవసం**

**అభినందించిన శ్రీ చైతన్య ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ శాంత**




అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం పాతవూరులోని ఆసార్ వీధికి చెందిన ఖలీల్‌బాషా, రుబీనా దంపతుల కుమార్తె అమీనా తాజ్ ఆదిమూర్తినగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో 1వ తరగతి చదువుతోంది. చిన్న వయసులోనే స్కేటింగ్‌లో అత్యద్భుత ప్రతిభ కనబరుస్తుండటంతో తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు. ఈనెల 8, 9వ తేదీల్లో మహారాష్ట్రలో జరిగిన జాతీయ స్థాయి అండర్-7 స్కేటింగ్ పోటీల్లో అమీనతాజ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ పోటీల్లో వివిధ విభాగాల్లో కాంస్య, వెండి పతకాలను కైవసం చేసుకుని సత్తా చాటింది. దీంతో అమీనాతాజ్ ఈ ఏడాది అక్టోబర్ నెలలో మలేషియాలో జరగనున్న అంతర్జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా అమీనాతాజ్‌ను కోచ్‌లు, శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎంసుబ్బారెడ్డి,ప్రిన్సిపల్‌శాంత, ఉపాధ్యాయులు అభినందించారు.

## సతీష్ కుమార్ కు సీనియర్ అకౌంటెంట్ గా పదోన్నతి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ఉప ఖజానా ఎస్టీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎ.సతీష్ కుమార్‌కు సీనియర్ అకౌంటెంట్‌గా పదోన్నతి లభించింది. ఆయన సీనియర్ అకౌంటెంట్‌గా మడకశిర కార్యాలయంనకు బదలీ అయిన సందర్భంగా ఉప ఖజానా అధికారి నారాయణరెడ్డి, సీనియర్ అకౌంటెంట్ పవన్ కుమార్, కార్యాలయ సిబ్బంది సతీష్‌కుమార్ ని ఘనంగా సన్మానించారు.

## అంగవైకల్యం నివారణ, వైద్య పునరావాస శిబిరం నిర్వహించిన జిల్లా లెపర్సీ వైద్యాధికారి గంగాధర్ రెడ్డి



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలంలోని లేపర్ సి.కాలనీలో గురువారం అంగవైకల్యం నివారణ వైద్యపునరావాస శిబిరంను జిల్లా లెపర్సీ వైద్యాధికారి గంగాధర్ రెడ్డి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగవైకల్యంతో వున్న వారికీ ప్రతి రోజు కాళ్ళు మరియు చేతులను అరగంట నీటిలో ఉంచి శుభ్రము చేసుకోవాలి అని తెలిపారు. అదేవిధంగా అంగవైకల్యం ఉన్నవాళ్లకి ఉచితంగా మందులు బ్యాండేజు, కాటన్, పూత మందు ఇవ్వడం జరిగినది ఈకార్యక్రమానికి జిల్లా లెప్రసీ వైద్యదికారి డాక్టర్ గంగాధరరెడ్డి మరియు పారామెడికల్ ఆఫీసర్ నాగన్న డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సత్యనారాయణ, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ తిప్పేస్వామి, సూపర్వైజర్ ఏ రవీంద్ర, యం యల్ హెచ్ పి చంద్రకళ, భాను, ఏ ఎన్ ఎం మరియు ఆశలు పాల్గొన్నారు.

## ప్రణతికి డాక్టరేట్ పట్టా ప్రదానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాకు చెందిన ఓ. ప్రణతికి హైదరాబాదులోని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్ (సి ఈ ఎస్ ఎస్)లో ప్రొఫెసర్ సి. హేచ్. బలరాములు పర్యవేక్షణలో "పట్టణ , స్థానిక రాజకీయలలో మహిళల పాత్ర" అనే అంశంపై ప్రణతి చేసిన పరిశోధనకుగాను యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. సెస్ డైరక్టర్ స్థానిక ప్రభుత్వాల రాజకీయాలలో మహిళలు పోషిస్తున్న పాత్రను, అడ్డంకులను, వారి ప్రాధాన్యతా మూలాలను ఈ పరిశోధన వెలుగులోకి తెచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా సెస్ డీన్, ఆచార్యులు, ఇతర అధ్యాపక బృందం పరిశోధకురాలికి అభినందనలు తెలియజేశారు.

## నేడు జనసేన నగర అధ్యక్షులు బాబురావు జన్మదిన వేడుకలు...

### నగర కార్యదర్శి కుమ్మర మురళీకృష్ణ ఆధ్వర్యంలో సంబరాలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఆ పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే నగరంలోని ప్రధాన కూడళ్లో బాబురావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ ఫ్లెక్సీలు వెలిశాయి. జనసేన నగర కార్యదర్శి, 41వ డివిజన్ జనశక్తి సీనియర్ నాయకులు కుమ్మర మురళీకృష్ణ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించనున్నారు. వివిధ ప్రాంతాల్లో కేక్ కటింగ్‌తో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## రోడ్డు ప్రమాదంలో కొత్తచెరువు ఎమ్మార్వోకు గాయాలు



**కొత్తచెరువు మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం కొడపగానిపల్లి వద్ద ఎమ్మార్వో నీలకంఠారెడ్డి రోడ్డు ప్రమాదానికి గురి అయ్యారు. గురువారం ఆయన అనంతపురం నుంచి కొత్తచెరువులో విధులకు హాజరు అవ్వడానికి కారులో వస్తున్నారు. కొడపగానిపల్లి వద్దకు రాగానే ఎదురెదురుగా కార్లు ఢీకొనడంతో కారు ముందు సీటులో కూర్చున్న ఎమ్మార్వో తీవ్ర గాయాలు పాలయ్యారు. హుటాహుటిన స్థానిక ప్రజలు తహశీల్దారును అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సికిల్ సెల్ అనీమియా స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించిన డాక్టర్ గాయత్రి



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామప్పకుంట తండా లో గురువారం సికిల్ సెల్ అనీమియా స్పెషల్ డ్రైవ్ ను సత్యసాయి జిల్లా అధికారిని డాక్టర్ గాయత్రి పరిశీలించారు. గిరిజన ప్రాంతాలలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న సికిల్ సెల్ అనీమియా స్పెషల్ డ్రైవ్ లో అందరూ వైద్య నిర్వహించుకుని వాటికి సరైన వైద్యం చేపించుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం సి. జి ప్రాజెక్ట్ గిరిజన బాలికల పాఠశాలలో ఈ స్పెషల్ డ్రైవ్ గురించి వివరించి పలు వ్యాధులకు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి నిరోధక శక్తి పెరిగేం దుకు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొక్కంటి ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ధర్మరాజు, ప్రిన్సిపల్ సుస్మిత జోత్స్న, వైద్య సిబ్బంది ఆయేషా, పద్మావతి, అంగన్వాడీ కార్యకర్త పద్మ, ఆశా కార్యకర్తలు ముత్యా లమ్మ, శివమ్మ, అమరావతి, రమణమ్మ, ఉపాధ్యా యులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి గోడపత్రికలను ఆవిష్కరణ

### కూడేరు ఇంచార్జ్ తహసిల్దార్ మహబూబ్ బాషా, ప్రజాబలం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చందు నాయక్



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ప్రజాబలం సంఘం ఆధ్వర్యంలో ఇంచార్జ్ తహసిల్దార్ మహబూబ్ బాషా చేతుల మీదుగా ప్రజాబలం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రజాబలం చందు నాయక్ సేవాలాల్ మహారాజ్ జయంతి గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, వీఆర్వోలు, సర్వేర్లు పాల్గొన్నారు.

# త్వరలోనే నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీని తీసుకొస్తాం

### బడ్జెట్ సమావేశాల్లో దీని గురించి చర్చిస్తాం..అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

### అండర్ గ్రౌండ్ డ్రైనేజ పై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

### 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి కి ప్రతిపాదనలు





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరానికి త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొచ్చి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై చర్చించనున్న నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించారు. నగరంలో పరిస్థితులు, ప్రస్తుతం డ్రైనేజీ వ్యవస్థ ఉన్న తీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేయాల్సిన ఆవశ్యకత వంటి వాటి గురించి చర్చించారు. ఇది నిర్మించడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 750 కోట్ల రూపాయలతో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి కి ప్రతిపాదనలు చేసినట్టు చెప్పారు. ఇప్పటికే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లామన్నారు. తాజాగా బడ్జెట్ సమావేశాల్లో కూడా దీని గురించి చర్చిస్తామన్నారు.త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

### మైనర్ విద్యార్థిని పట్ల వ్యవహరించిన తీరుతో తీవ్ర దుమారం

మైనర్ విద్యార్థిని పట్ల సిబ్బంది వ్యవహరించిన తీరుతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మహిళల మానప్రాణాలకు రక్షణ కరువైందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు చోద్యం చూడడం తప్ప వారు చేసిందేమీ లేదంటూ వివిధ సంఘాలు మహిళా నేతలు మండిపడుతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి వ్యవహారం చోటు చేసుకోవడం, సంబంధిత సిబ్బందిని గుట్టుచప్పుడు కాకుండా సూపర్ స్పెషాలిటీకి ఎలాంటి అనుమానం రాకుండా మార్చడంపై తీవ్రమైన దుమారం రేగుతోంది. ఈ విషయంలో సంబంధిత వ్యవహారం రుజువైతే అతనిపై ఫోక్సో చట్టం కింద కేసును నమోదు చేసి అరెస్టు చేసే పరిస్థితి నెలకొని ఉంది. ఈ ఉద్దేశంతో సంబంధిత అధికారులు దుప్పటి పంచాయితీ చేసిన అధికార యంత్రాంగం తప్పించుకునేందుకు వ్యవహరిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


సూర్య
09 Feb 2025 - Page 8

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కీచక పర్వం

- కూతురు వయసు ఉన్న విద్యార్థినితో సిబ్బంది వెక్కిలి చేష్టలు
- గుట్టు చప్పుడు కాకుండా వ్యవహారాన్ని చక్కబెట్టిన ఓ ఉన్నతాధికారిణి
- భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారాయని ఆరోపణలు..

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కీచక పర్వంపై తీవ్ర దుమారం




- కమిటీ వేసిన ఉన్నతాధికారులు
- బాధిత టెక్నీషియన్ మైనర్ కావడంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం
- దుప్పటి పంచాయితీ చేసిన వారు తప్పించుకునేందుకు కొత్త పన్నాగం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కీచక పర్వం పై తీవ్ర దుమారం రేగింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ వ్యవహారం దుమారం రేగడంతో దీనిపై సీరియస్ గా వ్యవహరించిన ఉన్నతాధికారులు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో ముగ్గురు ప్రత్యేక అధికారులను నియమించి వారి ద్వారా పూర్తిస్థాయిలో నివేదికను అందించమని తెలిపారు. దీంతో ఈ వ్యవహారం అత్యంత చర్చనీయాంశంగా మారింది. కీచకంగా వ్యవహరించిన సిబ్బందిని తప్పించేందుకు ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు ముందు నుంచి ఈ వ్యవహారాన్ని గుట్టుచప్పుడు కాకుండా నడిపిన వారు తప్పించుకునేందుకు ఉన్నఫలగా ఈ వ్యవహారం నుంచి వెళ్లిపోయారని తప్పించే ప్రయత్నంలోనే ఇలాంటి వ్యవహారం జరిగినట్లు తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### దుప్పటి పంచాయితీతో తీవ్ర ఇబ్బందులు

అనస్తీసియా టెక్నీషియన్ విద్యార్థిని పట్ల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ ఓటీలో విధులు నిర్వహిస్తున్న ఓ సిబ్బంది గత కొన్ని రోజుల నుంచి ఆమెను వేధింపులకు గురిచేశాడు. ఈ వ్యవహారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసిన కనీసం కనికరం లేని ఉన్నతాధికారులు ఈ విషయాన్ని లెక్కలేనితనంగా వ్యవహరించారు. దీంతో ఆమె ఉన్నతాధికారులకు తెలిపిన తరువాత ఎలాంటి అనుమానం రాకుండా సంబంధిత సిబ్బందిని తప్పించేందుకు దుప్పటి పంచాయతీ చేసి అతనిని గుట్టు చప్పుడు కాకుండా సూపర్ స్పెషాలిటీకి మార్చి ఎవరికి వారు చేతులు దులుపుకున్నారు. ఈ వ్యవహారంలో నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలు ప్రచురించిన నేపథ్యంలో విషయం బయటికి రావడంతో ఎవరికి వారు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.


సూర్య
10 Feb 2025 - Page 8

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కీచక పర్వంపై తీవ్ర దుమారం

-మండిపడుతున్న రోగులు వారి బంధువులు
-కళ్ళు మూసుకొని వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

నగరం నడిబొడ్డున వేలమంది సమక్షంలో నిత్యం సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉన్న ఇలాంటి పరిస్థితిల్లో ఇంతటి దౌర్భాగ్యమైన వ్యవహారం నడిసిందంటే ఇక ఆడపిల్లలకు రక్షణ ఏది అంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి కారకులైన వారిని వదిలిపెట్టకూడదని కోరుతున్నారు. కమిటీ వేసి చేతులు దులుపుకుంటారా లేక సంబంధిత సిబ్బందిపై కఠినంగా వ్యవహరించి అతనిపై కేసు నమోదు చేస్తారా అనేది వేచి చూద్దాం. కమిటీ అందించే నివేదిక ఆధారంగా అతనిపై క్రిమినల్ కేసును కూడా నమోదు చేయవచ్చు. అదేవిధంగా తప్పించుకునేందుకు వ్యవహరించిన వారిపై కూడా కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు. సామాన్యంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరిగే కమిటీల వ్యవహారం తూతూ మంత్రంగా సాగుతుంది ఇది కూడా అదే విధంగా సాగుతుందా అనేది వేచి చూద్దాం.

## కేశవరెడ్డి స్కూల్ సీజ్..

### ఐక్య విద్యార్థి సంఘాల ఆందోళనతో స్పందించిన విద్యాశాఖ అధికారులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారు వడియం పేట కేశవరెడ్డి స్కూలును విద్యాశాఖ అధికారులు సీజ్ చేసినట్లు ఐక్య విద్యార్థి సంఘాల నేతలు తెలిపారు. గురువారం కేశవరెడ్డి స్కూల్ వద్ద విద్యార్థి నేతలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు అమర్ యాదవ్, చక్రధర్, సతీష్ చౌదరి లు మాట్లాడుతూ.. ముందస్తుగా తొమ్మిదో తరగతి విద్యార్థులకు 10వ తరగతి పాఠాలు చెప్పడాని, కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నారాని విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. రూ. 3000 విలువజేయని పాఠ్యపుస్తకాలను రూ. 11,500 అమ్ముతున్నారని విద్యార్థి నేతలు ఆరోపించారు. 9వ తరగతి విద్యార్థులకు పదో తరగతికి వెళ్లాలంటే ఇప్పుడే తక్షణం 50 శాతం ఫీజు చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల కోసం జలగల్లా పీడిస్తున్నారన్నారు. విద్యార్థి నేతలు ఫోను ద్వారా ఆర్జెడి, డీఈవో కి ఫిర్యాదు చేయడంతో వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యాసంస్థల్లో జరుగు ఆరోపణలో వాస్తవం కావడంతో విద్యార్థి నేతల సమక్షంలో కేశవరెడ్డి స్కూల్లో సీజ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ స్టూడెంట్స్ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్, ఎస్ వి ఎస్ ఎఫ్ అధ్యక్షులు చక్రధర్, టిఎన్ఎస్ఎఫ్ సతీష్ చౌదరి, ఓబుల్ రెడ్డి, జేఏసీ నేతలు రాజేష్, విజయ్, అభిరామ్, నరేష్ పార్థు, రమణ, చరణ్, తదితర విద్యార్థి నేతలు పాల్గొన్నారు

## సేవాఘడ్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పటిష్ట చర్యలు చేపట్టండి : ఎస్పీ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గుత్తి మండలం సేవాఘడ్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలలో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. ఈనెల 15 వ తేదీన జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆయన ఈరోజు సేవాఘడ్ ను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, బందోబస్తును సమీక్షించారు. ఈ వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండి భారీగా ప్రజలు మరియు ప్రముఖులు విచ్చేస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, సి.ఐ లు వెంకటేశ్వర్లు, చిన్నగౌస్, రాజు, మస్తాన్, ఎస్సైలు సురేష్ బాబు, రాఘవేంద్రప్పలు ఉన్నారు.

## గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



హిందూపురం టౌన్, జర్ న్యూస్ : సత్య సాయి జిల్లా హిందూపూర్ మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ గా ఎన్నికైన డి.ఈ రమేష్ కుమార్ మరియు కమీషనర్ సంఘం శ్రీనివాసులు చేతుల మీదుగా గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ రాష్ట్ర అధ్యక్షులు ఆశ్వర్థప్ప ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసు నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఆశ్వర్థప్ప, రాష్ట్ర నాయకులు జేపీ రెడ్డి, సిరాల చంద్ర, ఆనంద్ రాజ్ , గ్రామ వార్డు సచివాలయ వివిధ సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో వారిది చారిటబుల్ సేవా ట్రస్ట్ 90వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని రహమత్పూర్ సర్కిల్ నందు, సాయి సదన్ నందు 30 మంది పిల్లలకు 25,000 గల దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ముున్ముందు కూడా ప్రతిభ గల నిరుపేద విద్యార్థులకు క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నిమ్మకాయల రాము, శ్రీకాంత్, మంజునాథ్ పవన్, లోకేష్, బాలాజీ, మధు సాయి సదన్, నిర్వాహకులు, పాల్గొన్నారు.

## 15న సేవాలాల్ మహారాజ్ జయంతి



కదిరి, మేజర్ న్యూస్: ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన తండాలలో శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలుజరుగుతుందని కోవడం జరుగు తుందని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ తెలిపారు. సంస్కృతి, ఆచారాలు , భక్తి భావం తో గిరిజనలు సేవాలాల్ మహారాజ్ పూజిస్తారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలోని పయనిస్తున్నట్లు వివరించారు.

## చదువుకున్న పాఠశాల అభివృద్ధికి రూ.50 వేలు విరాళం

### – టీడీపీ సీనియర్ నాయకులు రాయల్ మురళి..
### – విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ..
### – రాయల్ మురళిని సత్కరించిన ఉపాధ్యాయులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు సహకారంగా రూ.50 వేలు విరాళంగా అందించినట్లు పూర్వ విద్యార్థి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి తెలిపారు. గురువారం తపోవనంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి విరాళం అందించిన నేపథ్యంలో రాయల్ మురళిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాయల్ మురళి మాట్లాడుతూ.. మెగా పేరెంట్స్ మీటింగ్ సందర్భంగా పూర్వ విద్యార్థిగా 50 వేల రూపాయలు పాఠశాల అభివృద్ధికి విరాళంగా అందించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పాఠశాల ఉపాధ్యాయులు తనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి, పాఠశాలలోని 350 మంది విద్యార్థులకు తన చేతుల మీదుగా ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయించడం ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా విరాళంలో మిగిలిన డబ్బును పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేశారని తెలిపారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ నాయకత్వంలో అనంతపురం నగరం శరవేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుం దన్నారు. మీ ఇంటికి మీ ఎమ్మెల్యే అనే కార్యక్రమం ద్వారా ప్రజల్లో తిరుగుతూ.. ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ అనంతపురం నగరానికి దొరకడం అదృష్టమన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా అనంతపురం నగరంలో అభివృద్ధి జరుగుతుం దని రాయల్ మురళి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల నరసింహులు, టీడీపీ నాయకులు, అర్బన్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ బోయ కృష్ణకుమార్, మాజీ సింగిల్విండో డైరెక్టర్లు మునీంద్ర, మురళీకృష్ణ, ఎ.నారాయణపురం మాజీ ఎంపీటీసీ షేక్ హాజీవలి, మాజీ కార్పొరేటర్ వడ్డే సరళ, టీడీపీ నాయకులు చెక్కా నాగేంద్రబాబు, హేమంత్ గౌడ్, తెలుగు యువత శిరీశాల రాంబాబు, నాయకులు నాగార్జునరెడ్డి, వెంకటరాముడు, వడ్డే హరి కుమార్, రాజా, జయప్రకాష్, డిష్ ప్రకాష్, మార్కెట్ శ్రీధర్ రాయల్, రామకృష్ణ, రవి పాల్గొన్నారు.

## జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### – జిల్లా అధ్యక్షులుగా పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 56వ సర్వసభ్య సమావేశము, అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక గురువారం అనంతపురం రూరల్ మండలం రాచాను పల్లి గ్రామంలోని యేసు కృపా మందిరంలో అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులు రెవరెండ్. బీ షాలేమ్ రాజు ప్రసంగిస్తూ "మీతో కూడ క్రీస్తునందు నిలిచియుండునట్లుగా మమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే. ఆయన మనకు ముద్రవేసి, మన హృదయ ములలో మనకు ఆత్మ అను సంచకరువును అనుగ్రహించియున్నాడు. ఏసుక్రీస్తు ప్రభువు వారి శిష్యులు ఆయన పోలికలోకి మార్చబడ్డారనీ , మనము కూడా ఆయన వలె మార్చబడాలి అని బోధించారు. ముఖ్య అతిథి గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు , గౌరవ సలహాదారులు పాస్టర్ వైఫై బాబు , రెవరెండ్ చెల్లా కిషోర్ , రెవరెండ్ టీ సంపత్ కుమార్ , రెవరెండ్ వీరేష్ ఎలక్షన్ కమిషన్ గా అసోసియేషన్ నూతన కార్య వర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు , అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు , సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా , పాస్టర్ లాబాన్ సుధాకర్, పాస్టర్ విజయ్ సింహ , పాస్టర్ చార్లెస్ నాయక్ నూతన కార్యవర్గముగా ఎన్నుకోబడ్డారు. నూతన కార్యవర్గమును సభకు పరిచయము చేసి బొకేతో, శాలువాతో ఆహ్వానం పలికారు.పాస్టర్ శాంసన్ నాయక్ గౌరవ సలహాదారులుగా, పాస్టర్ శాంత వర్ధన్ ప్రార్థన కోఆర్డినేటర్ గా నిర్ణయించారు. అసోసియేషన్ తరపున ముఖ్య ప్రసంగీకులు రెవ.బీ. షాలేమ్ రాజు చేతుల మీదుగా పాస్టర్ రమేష్ కంబదూరు రూ. 20,000, పాస్టర్ సంతోష్ నాయక్ అనంతపురం రూ.15,000 ముఖ్య అతిథి గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు చేతుల మీదుగా ,పాస్టర్ జి ఆనంద్ షేక్ షాంపల్లి తాండ ఉరవకొండ రూ.3000,పాస్టర్ మోషే సింగనమల మండలం రూ.2000వైద్య సహాయము నిమిత్తము ఆర్థిక సహాయము అందజేశారు. అసోసియేషన్ విచ్చేసిన అతిథులను మూమెంటో, శాలువాతో సత్కరించారు. పాస్టర్ వీరేష్ ప్రార్థన, గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు ఆశీర్వాద ప్రార్థనతో కార్యక్రమము ముగించారు. సభ్యులందరూ ప్రేమ విందులో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం : ఎమ్మెల్యే దగ్గుపాటి

### – దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వేసవికాలం వస్తున్న నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చేలా నగరంలో పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అనంతపురం సర్వజన ఆస్పత్రులో దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రి కమిటీ సభ్యుడు గంగారాం ఇతర నాయకులతో కలిసి ఆయన చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవికాలం నేపథ్యంలో దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలో పలుచోట్ల చలివేంద్రా లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ముందుగా ప్రభుత్వాసుపత్రి ఆ తర్వాత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు పలుచోట్ల వీటిని



ఏర్పాటు చేస్తామన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో మజ్జిగ కూడా పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీటి సమస్య ఉన్న నేపథ్యంలో ఇక్కడ ముందుగా చలివేంద్రం ఏర్పాటు చేశామని వర్షాకాలం ప్రారంభం వరకు ఇది కొనసాగుతుందన్నారు. ఇంకా పలువురు దాతలు ఎవరైనా ముందుకు వచ్చి చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి కోరారు.

## ప్రతి విద్యార్థి మంచి నడవడిక సేవాభావం కలిగి ఉండాలి




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థి విద్యతోపాటు మంచి నడవడిక సేవా గుణం కలిగి ఉండాలని వక్తలు పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ని అందజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్య సాయి జిల్లా డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్, సీఐ సురేష్ కుమార్ ముఖ్య అతిథులుగా ఈ సం దర్భంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ని 15 మంది విద్యార్థులకు జయం అమర్నాథ్ ఆధ్వర్యంలో బిగ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా జనవరి 2025 నెలకు సంబంధించిన విద్యాకు సంబంధిత వస్తువులు రైటింగ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్, పెన్నులు ,పెన్సిల్లు ,పుట్టపర్తి డి.ఎస్.పి విజయకుమార్ , డిఆర్డిఏ పిడినరసయ్య చేతులమీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యుత్ తో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని, తల్లిదండ్రులు పెద్దలపైన గౌరవం ఉండాలని, బాగా చదివి మీ పాఠశాలకు గ్రామానికి మంచి పేరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెడపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమా మణి పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్ , ఎస్సై లింగన్న బిగ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పి డి చెన్నక్రిష్ణారెడ్డి, ఉపాధ్యాయులు నాగభూషణం, రామమూర్తి, సూర్యనారాయణ, సుగుణమ్మ, శేఖర్ రెడ్డి, సోమశేఖర్ రాజు, గోపాలరావు పాల్గొన్నారు.

## విధులలో ఆలసత్వం వహిస్తే సహించేది లేదు...

### – ఎంపీడీఓ భాస్కర్ రాయల్



శింగనమల,మేజర్ న్యూస్ : విధులలో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని ఎంపీడీఓ భాస్కర్ రాయల్ తెలియజేశారు. శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల వ్యాప్తంగా వున్న సచివాలయ మహిళా పోలీస్ సిబ్బందితో ఎంపీడీఓ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా పోలీసులకు ఎటువంటి సమస్యలున్న వెంటనే తమ దృష్టికి తీసుక రావాలని సూచించారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని విధులలో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి ఉన్న రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోండి..

### – హార్టికల్చర్ అసిస్టెంట్ భరత్



రామగిరి మేజర్ న్యూస్: రైతులకు వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా అందుబాటులో తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో వ్యవసాయ సంబంధిత సేవలకు పొందడానికి ఈ సంఖ్య అధికారికంగా గుర్తింపుగా పనిచేస్తుంది అని హార్టికల్చర్ అసిస్టెంట్ భరత్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భూ ఆధార్కా పథకాలైన పిఎం కిసాన్ చెల్లింపులు అన్నదాత సుఖీభవ పంటల భీమా పంట రుణాలు పెట్టుబడి సాయం వంటి తదితర పథకాల గురించి సమాచారంతోపాటు నేరుగా పొందే వీలు కలుగుతుంది కావున నేటి నుండి రైతు సేవా కార్యాలయంలో రైతు సేవ సిబ్బందిని కలిసి రైతులు ఆధార్ నెంబర్, ఆధార్ అనుసందారిక ఫోన్ నెంబర్ భూమి రికార్డులు అందజేసి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని హార్టికల్చర్ అసిస్టెంట్ భరత్ తెలియజేశారు.

## దొంగచాటుగా అక్రమ మట్టి తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



పరిగి మేజర్ న్యూస్: అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న టీడీపీకి చెందిన నాయకుల టిప్పర్‌ను పరిగి పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని సుబ్రహ్మణ్య దేవస్థానం జయమంగలి నదీ ప్రాంతంలో బుధవారం రాత్రి 11 గంటల సమయంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ స్వాధీనం చేసుకుని స్టేషన్కు తరలించి ఇరిగేషన్ వాళ్లకి వివరాలు తెలియజేశామని తెలిపారు.

## సతీష్ కుమార్‌కు సీనియర్ అకౌంటెంట్‌గా పదోన్నతి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ఉప ఖజానా ఎస్టీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎ.సతీష్ కుమార్‌కు సీనియర్ అకౌంటెంట్‌గా పదోన్నతి లభించింది. ఆయన సీనియర్ అకౌంటెంట్‌గా మడకశిర కార్యాలయంనకు బదలీ అయిన సందర్భంగా ఉప ఖజానా అధికారి నారాయణరెడ్డి, సీనియర్ అకౌంటెంట్ పవన్ కుమార్, కార్యాలయ సిబ్బంది సతీష్ కుమార్‌ని ఘనంగా సన్మానించారు.

## వైద్యపరంగా ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోంది

### – సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత – నలుగురు లబ్ధిదారులకు 9.74లక్షల చెక్కులు అందజేత

**రామగిరి మేజర్ న్యూస్ :** వైద్యపరంగా ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని.. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో పలువురికి ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లికి చెందిన చీమల తిప్పన్నకు ఒక లక్ష 76వేలు 683 రూపాయలు, మేడాపురంకి చెందిన రాజేంద్రప్రసాద్ కు 3లక్షల 99వేలు, పెద్ద మొగలాయపల్లికి చెందిన లింగమయ్యకు 2లక్షల 55 వేల 524రూపాయలు, రామగిరి మండలం కలికివాండ్లపల్లికి చెందిన యనుమల పోతులయ్యకు ఒక లక్షా 43 వేల 760 రూపాయలు చొప్పున మొత్తం 9లక్షల 74 వేల 982 రూపాయల చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం



రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ప్రజలకు అత్యవసరమైన విద్యా, వైద్యసేవల్లో రాజకీయాలు ఉండవని.. అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వం పథకాలు తప్పనిసరిగా అందిస్తామన్నారు.... ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు. హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య. మండల కన్వీనర్ సుధాకర్ టిడిపి ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మారుతి ప్రసాద్. జై చందర్ నాయుడు రఘురాములు తదిత టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లాంఛనాలతో కృష్ణదేవరాయలు జయంతి నిర్వహించాలి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** దక్షిణ భారతదేశ అన్ని ఏకచిత్ర ఆదిపత్యం కింద తీసుకువచ్చి విజయనగర సామ్రాజ్యం స్థాపించి, సుభిక్షమైన పాలన అందించిన శ్రీకృష్ణదేవరాయల జయంతోత్సవాలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని పుట్టపర్తి బలిజ సంఘం నాయకులు గురువారం పత్రిక ముఖంగా ప్రభుత్వాన్ని కోరారు. సంఘం నాయకులు సమావేశం నిర్వహించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కి లేఖలు పంపుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్-రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతా ధికారులకు వెంటనే స్పందించి 16న శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నిర్వహించాలని వారు కోరారు. దక్షిణ భారతదేశములో, ఎంతో కాలం పాటు సుభిక్షమైన పాలనను అందించిన మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలని, అలాంటి రాజు, జన్మదినాన్ని వర్ధంతిని, పట్టాభిషేక మహోత్సవాన్ని జరుపుకోవడం మన ఆనవాయితీ నని గతంలో టిడిపి హయాంలో ఒక్కసారి పెనుగొండలో పట్టాభషేక మహత్సవ వేడుకులను జరిపారని నాటి నుండి ప్రభుత్వ లాంఛనాలతో జరగలేదని వారు తెలిపారు. శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన దేవాలయాలు, చెరువులు, నేటికీ మన కళ్ళ ముందు



ఉన్నాయని వారిసేవలకు జ్ఞాపకార్థం. జయంతిని ప్రభుత్వం జరపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా, వడ్డే ఓబన్న, యోగివేమన, వాల్మీకి, కనకదాసు ,జయంతులను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తున్నారని అదే రీతిలో ఫిబ్రవరి 16న శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించాలని వారు కోరారు. అదే విధంగా "ప్రజా ప్రతినిధులు ,అధికారుల, జిల్లా కార్యాలయాల్లో ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని వారు కోరారు. పుట్టపర్తి బలిజ తరుపు న విన్నవించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి బలిజ సంఘం సభ్యులు చింత దామోదర్, ఆకుల బాలగంగాధర్, శ్రీరా ములు, సుబ్బరం, ఆంజనేయులు, పల్లికొండ చలపతి, సాయికుమార్, రవికుమార్ దాసరి ,శంకరా, ఓబుల పతి, వంశీ కుమార్, రవి కుమార్, దాసరి శ్రీనివాసులు శ్రీనివాసులు, ప్రభుత్వాన్ని కోరారు.

## బత్తలపల్లి మండలంలో సిమెంట్ రోడ్ల ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

బత్తలపల్లి మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం డి.చెర్లోపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన సిమెంట్ రోడ్లను, పత్యపురాం గ్రామంలో కొత్తగా సిమెంట్ రోడ్లను వేటకు శంకుస్థాపన చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి, నేటి ఈ సిమెంట్ రోడ్ల నిర్మాణం వలన, గ్రామస్థులకు మంచి రోడ్డు మార్గం, సులభమైన రవాణా సౌకర్యం లభించి, వారి జీవితాలు మరింత సౌకర్యవంతంగా మారుతాయి, అలాగే వచ్చే రోజుల్లో ఇలాంటి మరిన్ని అభివృద్ధి పనులు కొనసాగిస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, ధర్మవరం పట్టణ అధ్యక్షులు, డి చెర్లోపల్లి నారాయణస్వామి, డోల రాజారెడ్డి,రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర,తాడిమర్రి మండల అధ్యక్షుడు దేవర రాము, బత్తలపల్లి అధ్యక్షుడు ఆకులేటి భాస్కర, బిజెపి నాయకురాలు లీలావతి, జింక రామాంజనేయులు, బోయ పెద్దలింగమయ్య బ్రదర్స్, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్,అంగజల రాజు, బిజెపి మహిళా నాయకురాలు, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వేరుశనగ పంటల యాజమాన్యం మీద శిక్షణ కార్యక్రమం




పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండల వ్యవసాయ కార్యాలయం నందు కదిరి వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు ద్వారా పుట్టపర్తి మండలంకు సంబంధించిన రైతులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం వేరుశనగ పంటల యాజమాన్యం మీద మరియు వేరుశనగ విత్తన ఉత్పత్తి గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. వేరుశెనగ సాగులో గట్లపైన కలుపు సమర్థవంతంగా నివారించినట్లయితే చీడపీడల ఉధృతి తగ్గుతుందన్నారు. రబీ వేరుసెనగ సాగులో నూతన వంగడాలైన కదిరి లేపాక్షి, కదిరి చిత్రావతి, కదిరి అమరావతి, విశిష్ట రకాలను సాగు చేసుకోవాలని తెలియజేశారు. సాగులో కలుపు యాజమాన్యం ఎరువుల వాడకం గురించి అవగాహన కల్పించారు. చివరగా రైతులతో శాస్త్రవేత్తలు వాళ్లకు సంబంధించిన సమస్యలను చర్చించి వెంటనే పరిష్కరించడమైనది. అదేవిధంగా పుట్టపర్తి నందు ఉన్న ఏరువాక కేంద్రం యొక్క సేవల గురించి వివరించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో కదిరి ప్రధాన శాస్త్రవేత్త అయినటువంటి డాక్టర్ బీ.వీ,భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఆర్ శాస్త్రవేత్త పి రామసుబ్బయ్య, పుట్టపర్తి మండల వ్యవసాయ అధికారి సి వెంకట బ్రహ్మం పాల్గొనడం జరిగింది.

## బిజెపి మండల కన్వీనర్‌గా వీరాంజనేయులు ఎంపిక



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర, జిల్లా నాయకుల సహకారంతో మండల బిజెపి కన్వీనర్‌గా గాజుకుంటపల్లి గ్రామానికి చెందిన వీరాంజనేయులు ను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో తనకు బాధ్యత ఇచ్చినందుకు బిజెపి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉండి తాను సేవలందిస్తానని ఆయన తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గర్భవతులకు వైద్య పరీక్షలు



తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతీ నెలా జరిగే ప్రధాన మంత్రి సురక్షా మాతృ త్వ అభియాన్ లో భాగంగా గురువారం మండలంలోని హై రిస్క్ గర్భవతులకు ప్రత్యేక పరీక్షలు చేశారు. డాక్టర్ అఫ్తాఫ్, డాక్టర్ ఆశ్రీత 98 మంది గర్భవతు లను పరీక్షలు నిర్వహించి, అందులో 19 మంది రక్త హీనత ఉన్న గర్భవతులను గుర్తించి, ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్స్ ఇవ్వడం జరిగింది. 22 మందిని ఉచిత అల్ట్రా సౌండ్ స్కానింగ్ కొరకు కది రికి పంపడం జరిగింద న్నారు.వచ్చిన గర్భ వతులకు, ప్రసవ సమ యం వరకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు, సూచ నలు వైద్యాధికారి తెలియచేయడం జరిగింది. మథర్ థెరిస్సా స్ఫూర్తితో మన్సూర్, వారి మిత్ర బృందం వారు, గురువారం వైద్య పరీక్షల కొరకు తలుపుల మారు మూల ప్రాంతాల నుండి ఆసుపత్రికి వచ్చినటువంటి, గర్భవతులకు, వారితో వచ్చిన అటెండర్లకు, ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బంది అందరికీ కలిపి, 175 మందికి (పౌష్టికాహారం) ఉచిత అన్న దానాన్ని ఏర్పాటు చేశారు.ఇలా ఒక సంవత్సరం పాటు అన్నదానం చేస్తాము అని తెలియచేశారు. మన్సూర్ మిత్ర బృందానికి, చికిత్సల కోసం వచ్చిన గర్భ వతుల, వైద్యసిబ్బంది కృతజ్ఞతలు తెలియజేస్తూ వారిని అభినందించడం జరిగింది.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు



అగళి మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని సువర్ణముఖి వంకలో అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సుబ్బారావు తెలిపారు ఇసుక కావలసినవారు మీ మీ పరిధిలోని గ్రామ సచివాలయంలో రుసుము చెల్లించి ఇండెంట్ తీసుకుని ఇంటి నిర్మాణానికి తోలుకోవాల్సి ఉంటుందని తాసిల్దార్ తెలిపారు. ఇలా కాకుండా ఎవరైనా అతిక్రమించి సువర్ణముఖి వంకలు అక్రమంగా ఇసుకను తరలిస్తే అలాంటి వారికి చెందిన జెసిబి ట్రాక్టర్లను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హెచ్చరించారు.

## ముస్లిం ఐక్యవేదిక కార్మిక సంఘ విభాగ మహిళా గౌరవాధ్యక్షు రాలిగా పర్వీన్ భాను



కదిరి, మేజర్ న్యూస్:ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్మిక గౌరవాధ్యక్షురాలుగా కదిరి పట్టణానికి చెందిన టిడిపి మహిళా నాయకు రాలు పర్వీన్ భాను ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఉత్తర్వు లు జారీ చేశారు. ఈ మేరకు తన నియామకానికి విష్ చేసిన రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఇమా మ్ కి పర్వీన్ భాను ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ముస్లిం మైనార్టీ ల సంక్షేమానికి ధనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను గౌరవాధ్యక్షు రాలుగా ఎన్నుకున్న ముస్లిం ఐక్యవేదిక

## విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా



అగళి మేజర్ న్యూస్: లో వోల్టేజి సమస్యను పరిష్కరిం చాలంటూ అగలి,ఎంఎం పాల్యం,రాగే లింగనపల్లి, బొమ్మరసనపల్లి, హనుమ నపల్లి, రామాపురం తదితర గ్రామానికి చెందిన రైతులు గురువారం అగలి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయానికి పగటిపూట 9గంటల నాణ్యమైన విద్యుత్ ను అందిం చాలని డిమాండ్ చేశారు. వారం రోజులుగా వ్యవసాయానికి 5,6 గంటలే త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తున్నారని దీంతో పెట్టిన పంటలను కాపాడుకోలేకపోతున్నామని రైతులు అధికారులను నిలదీశారు. లో వోల్టేజీ సమస్యతో మోటార్లు రన్ కావడం లేదని పెట్టిన పంటలు రాగి పంట, కనకాంబరం మల్లెపూల తోటలు, వక్క తోటలు, తదితర పంటలు మాడిపోతున్నాయని దీంతో తాము ఆర్థికంగా చాలా నష్టపోతున్నామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టూడియో శ్రీనివాస్, కరణి నాగరాజు,ఏ ఎస్ మంజునాథ, శ్రీనివాస్, తిప్పన్న, పాల్గొన్నారు.

## యువకుడిపై దాడి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో షామీర్ అనే యువకుడి పై నగరంలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో ఉన్న వైన్స్ షాప్ వారు దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. స్థానిక వైన్స్ వద్ద ఘర్షణ చోటు చేసుకున్న నేపథ్యంలో వారిని వారించినందుకు ఒక్కసారిగా తనపై కట్టెలతో దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు తెలిపాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని వారి కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# రైతులకు ట్రాన్స్‌ఫార్మర్స్ పంపిణీ

### – శివంపల్లిలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

తాడిమర్రి మేజర్ న్యూస్ : మండలం మరువ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అగ్రికల్చరల్ ట్రాన్స్ఫార్మర్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం లో పాల్గొన్న ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అగ్రికల్చరల్ కు 1 ఫేస్ 1 నుంచి 3 ఫేసుల ట్రాన్స్ఫార్మర్స్ ను అందించడం చాలా ఆనందంగా ఉంది. గత ప్రభుత్వం లో కరెంట్ పోల్స్, రైతన్న వ్యవస్థనే పూర్తిగా విస్మరించారు. నీరు విద్యుత్ సరఫరా చేయడంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహించింది. ధర్మవరాన్ని అన్ని నియోజకవర్గాలలో కల్ల అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లి ఒక ఆదర్శనీయమైన నియోజకవర్గంగా నిలిపేందుకు కృషి చేస్తాను అని అన్నారు. ఈ మధ్యకాలం క్యాబినెట్లో గ్రామాల్లో ఎవరికైతే ఇల్లు లేకపోతే వాళ్ల కోసం మూడు సెట్లు కేటాయించి పేదల కష్టాలు తీర్చే ఎన్డీఏ ప్రభుత్వం నిలబడుతుంది. అలాగే సూర్య గర్ ముఫ్తీ యోజనను ఎక్కువ మొత్తంలో ఉపయోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇందు గాను ప్రభుత్వం నుంచి 78,000 సబ్సిడీ వరకు వస్తుంది. అంతేకాక పీఎం కుసుమ యోజన ద్వారా రైతుల పొలాల్లో సోలార్ ప్యానల్ పెట్టుకోవడానికి మంచి అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. అనంతరం శివంపల్లి గ్రామంలో వాటర్ ఏటీఎం ప్రారంభించిన



మంత్రి సత్య కుమార్ యాదవ్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హిందుస్థాన్ కోకోకోలా బేవరేజెస్ కార్పొరేట్ సంస్థ సహకారంతో ఈ ఏటీఎం వాటర్ ప్లాంట్ ని నిర్మించడం జరిగింది అని పేర్కొన్నారు. హిందుస్థాన్ కోకోకోలా బేవరేజెస్ కార్పొరేట్ సంస్థ వారికి నియోజక వర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, గ్రామ సచివాలయ సెక్రెటరీ, తాడిమర్రి ఎంపీడీవో వెంకట రంగ రావు , తెదేపా మండల కన్వీనర్ కుచి రాము, మండల అధ్యక్షుడు దేవర రాము, బిజెపి సీనియర్ నాయకులు అంబటి సతీష్ , వన్నురెడ్డి , బిల్లే చంద్ర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 15న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజా గ్రీవెన్స్ డే

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజ కవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈనెల 15న(శనివారం) ఓడి చెరువు మండల కేంద్రంలోని ఐటిఐ కేంద్రం నందుమాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రజా గ్రీవెన్స్ ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పిఆర్ఓ సంతోష్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఓడి చెరువు మండలం తో పాటు అమడ గూరు, నల్లమాడ మండలాలకు సంబం ధించిన ప్రజలు, కూటమి పార్టీల కుటుంబ సభ్యులు ఈ ప్రజా గ్రీవెన్స్ కార్య క్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి ఆయా మండలాల స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రభుత్వ అధి కారులు కూటమి పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు హాజరై ప్రజల సమస్యలను విన్నవించి సమ స్యలను పరిష్కరించు కోవాలని కోరారు. గ్రీవెన్స్ కు హాజరయ్యే ప్రజలకు ,ప్రజా ప్రతినిధులకు ,అధికారులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఈనెల 16 న పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృషితో భారీ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజక వర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ నెల 16న (ఆదివారం) ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 50 కి పైగా ప్రముఖ కంపెనీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే.పిఆర్ఓ సంతోష్ రెడ్డి తెలిపారు .నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి యువకుల కోసం సుమారు 50 ప్రముఖ కంపెనీల సహకారంతో ఈ జాబ్ మేళా ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి ప్రత్యేక చొరవతో ఈ ఉద్యోగ నియామకాలకు ప్రముఖ కంపెనీలు ముందుకు వచ్చాయని ,ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని పొందాలని కోరారు. జాబ్ మేళా హాజరయ్యే నిరుద్యోగులకు,ప్రముఖ కంపెనీ ప్రతినిధులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.ప్రత్యేక సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్విని చేసుకోవాలని తెలిపారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి దృష్టికి 104 ఉద్యోగుల సమస్యలు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ధర్మవరం పర్యటనలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి 104 ఉద్యోగుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆదివారం అందజేశారు. అనంతరం ఆయనకు 104 సిబ్బంది సాధకబాధకులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. సమస్య వివరాలు ప్రస్తుతం 104 కొత్త టెండర్ విధానంలో ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని,,కొత్తగా డ్రాఫ్ట్ రాసిన 104, ఆర్ ఎఫ్ పి లో జీతభత్యాలు విషయంలో మార్పు లేదని, స్లాబ్ విషయంలో స్పష్టత లేదని , ఏదైతే కొత్త కంపెనీ వస్తుందో వారు కూడా పిఎఫ్ వాటాను ఉద్యోగుల నుంచి సి టి సి విధానం ఉంటుందని ప్రభుత్వం వారు కొత్త ఆర్ ఎఫ్ పి లో పొందుపరచి యున్నారు, దీని వలన ఉద్యోగులు నష్టపోతున్నామని, తెలిపారు. 104 సీనియర్ డ్రైవర్లకు జీతం తగ్గించి పొందుపరిచారని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని , 2020 డ్రైవర్ ,డీఈఓ లకు స్లాబ్ విధానం అమలుచేయాలని, ప్రస్తుతం పని చేస్తున్న డీఈఓ , డ్రైవర్ లకు ప్రభుత్వ నియామకాల్లో వేటేజి మార్కులు ఇవ్వాలని,ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రస్తుతం వస్తున్న జీతాలు లో ఎవరికి కోత పెట్టకుండా న్యాయం చేయాలని కోరారు.

## భార్యపై కొడవలితో భర్త దాడి

పరిగి మేజర్ న్యూస్:గురువారం ఉదయం భర్త చేసిన దారుణమైన దాడితో భార్య తీవ్రంగా గాయపడింది. పరిగి మండలం బిచిగానిపల్లి గ్రామానికి చెందిన కరియప్ప నిర్మల కు పెళ్లి అయి 26సంవత్సరాలు అయింది వీరికి ఒక కుమారుడు కూతురు ఉన్నారు గత 4సంవత్సరాల నుంచి నిర్మల కుమారుడు కూతురుతో కలిసి హిందూపురంలో జీవనం కొనసాగిస్తున్నారు. కరియాప్ప స్వగ్రామంలోనే పెయింటింగ్ పనిచేసుకొని ఉంటున్నాడు. ఇటీవలే కూతురు పెళ్లికి కుదరడంతో భర్త అయిన కరియప్పను బంధువులను పెళ్లికి రావాలని ఇంటి దగ్గరకు వెళ్లి పిలిచింది . అక్కడే ఉన్న భర్త కొడవలితో దాడి చేశాడు. చేతులపై తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరిలించారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.



# వైసీపీ బలోపేతానికి సమిష్టిగా పని చేస్తాం

## – చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం – యువతను భాగస్వామ్యం చేస్తూ ఉద్యమాలు

## – మాజీ మంత్రి, వైసీపీ నేత సాకే శైలజనాథ్ స్పష్టీకరణ – సాకే చంద్ర ఆధ్వర్యంలో శైలజానాథ్‌కు సన్మానం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా పని చేస్తామని మాజీ మంత్రి, వైసీపీ నేత సాకే శైలజానాథ్ తెలిపారు. గురువారం వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యువకులు సాకే శైలజానాథ్‌ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శైలజానాథ్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు మంచి జరిగిందని, చంద్ర బాబు అధికారంలోకి వచ్చాక మాటలకే పరిమితం అవుతున్నారన్నారు. సాకే చంద్ర నాయకత్వంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధన కోసం యువకులు నిర్మాణాత్మకంగా పని చేస్తున్నారని కితాబిచ్చారు. భవిష్యత్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో పదవులు అనుభవించిన ఎంతో మంది ఈ రోజు తమ స్వార్థం కోసం పార్టీ వీడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో ప్రజలకు మంచి జరగాలన్న తలంపుతో సాకే శైలజానాథ్ వైసీపీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. మంత్రిగా, ప్రభుత్వ విప్‌గా పని చేసిన ఆయన అనుభవాలు వైసీపీ బలోపేతానికి ఎంతో దోహదపడతాయన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో అందరూ కలిసికట్టుగా ముందుకెళ్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. యువజన విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి సాకే శైలజానాథ్ సలహాలు, సూచనలు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం అనంత పురం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ దత్తా, యువజన విభాగం నాయకులు సాకే మహేశ్, లోక్‌నాథ్‌రెడ్డి, సురేంద్ర, రియాజ్, సాకే కుమార్, చంద్ర, నాగార్జున, మైను, ఆనంద్, తిక్కయ్య, అప్పు, లింగమయ్య, సాయి, షాషు, హర్షవర్ధన్, నవీన్, సాకే రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలి : కలెక్టర్



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలోని వివిధ మండలాల్లో తప్పిపోయిన పౌరుల డేటా పురోగతిని మెరుగుపరచాలని,లేకుంటే సంబంధిత ఎంపీడీవోలకు మెమో జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, గ్రామ, వార్డ్ ,సచివాలయ నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు, చేనేత శాఖ ఏడి రామకృష్ణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తి అర్బన్‌లో 1177 మంది పౌరుల డేటా పెండింగ్‌లో ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని రికార్డులను 4 రోజుల్లో పూర్తి చేయాలన్నారు.తనకల్లులో 2193 రికార్డులు పెండింగ్‌లో ఉన్నాయని, తనకల్లు, కనగాని పల్లి, పరిగి మండలాల్లో తప్పిపోయిన పౌరుల డేటా పురోగతిని మెరుగుపరచాలని,లేకుంటే సంబంధిత ఎంపీడీవోలకు మెమో జారీ చేయడం జరుగుతుంద న్నారు. జిల్లాలోని అందరూ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సివిల్స్టిటిలు, చౌక ధాన్యపు డీలర్లతో సమన్వయం చేసుకుని రేపు సాయంత్రం లోపు బియ్యం కార్డులో ఉన్న పౌరుల డేటా పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు.హిందూపూర్ అర్బన్ ఆరోగ్య శ్రీ కార్డులో ఉన్న పౌరుల డేటా చాలా ఎక్కువగా ఉన్నందున పెండింగ్ లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 0 నుండి 6 సంవత్సరాల వయస్సు ఉన్న ఆధార్ లేని పిల్లలకు ఆధార్ కార్డు ఇప్పించవలసిన బాధ్యత మీపై ఉన్నదని, అందుకు జిల్లాలోని అందరు ఎంపీడీవోలు మీ సచివాలయ సిబ్బందిని ఐసిడిఎస్ శాఖతో సమన్వయం చేసుకుని సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తకు ప్రత్యేకమైన డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని డివిజన్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. కార్యాలయాల, పాఠశాలలు, ఆసుపత్రులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# 16న సూక్ష్మ, సాగునీటి సేద్య పరికరాల పంపిణీ

## – ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 16వ తేదీ (ఆదివారం) ఉదయం 11.30 గంటలకు నియోజకవర్గ పరిధిలోని అర్హులైన రైతులకు సూక్ష్మ సాగునీటి సేద్యపరికరాలు పంపిణీ చేపడుతున్నట్లు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా తన స్వగృహంలో సంబంధిత అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆదేశించారు. ఈ ఏడాది నియోజకవర్గ పరిధిలో 875 మంది రైతులకు 981.6 హెక్టార్ల విస్తీర్ణంలో పరికరాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతియేటా 6వేల హెక్టార్ల విస్తీర్ణానికి సూక్ష్మ సాగునీటి పరికరాలు అందించడం జరుగుతుం దన్నారు. ఎంపిక చేసిన రైతులతో పాటు నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, నాయకులు, రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీసహాయ సంచాలకులు ఫిరోజ్ ఖాన్, పాల్గొన్నారు.

# సజావుగా అంగన్వాడీ వర్కర్స్ ఇంటర్వ్యూలు – ఆర్డిఓ మహేష్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ధర్మవరం బత్తలపల్లి చెన్నె కొత్తపల్లి ప్రాజెక్టులకు సంబంధించిన అంగన్వాడీ వర్కర్స్, ఆయాల ఇంటర్వ్యూలు సజావుగా నిర్వహించడం జరిగిందని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆర్డీవో కోర్టు కార్యాలయ%శీ% ఆవరణములో ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ధర్మవరం డివిజన్ పరిధి లోని మూడు ప్రాజెక్టులు అయినా ధర్మవరం, చెన్నె కొత్తపల్లి, బత్తలపల్లి అంగన్వాడి కేంద్రాలలోని అంగన్వాడి వర్కర్స్ ఆయాలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొత్తం మూడు మండలాలలో 161 దరఖాస్తులు రాగా, 69 మందిని రిజెక్ట్ సిడిపిఓ చేయడం జరిగింది. తదుపరి 92 మంది అర్హత గల అంగన్వాడి వర్కర్స్ కు ఆయాలకు ఇంటర్వ్యూ నిర్వహిం చగా 74 మంది హాజరు కావడం జరిగిందని, 18 మంది హాజరు కాలేకపోవడం జరిగిందని తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించి, కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హత గల వారికి తగిన ప్రగతి వివరాలను పొందుపరిచి, నివేదికను కలెక్టర్ కార్యాలయానికి పంపడం జరిగిందని తెలిపారు. తదుపరి కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా మండలాల లో ఎంపిక కాబడిన జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం సిడిపిఓ లక్ష్మి, చెన్నె కొత్తపల్లి సిడిపిఓ కవిత, బత్తలపల్లి సిడిపిఓ సరస్వతి, ఇంటర్వ్యూకు వచ్చిన మహిళ అభ్యర్థులు పాల్గొన్నారు.






# యాడికి మండలంలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ జేసీ

తాడిపత్రి మేజర్ న్యూస్ :యాడికి మండలంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆలయ స్థితిగతులపై అధికారులతో కమిటీ మెంబర్లతో అడిగి తెలుసుకున్నారు. గతంలో మాదిరి గా నిర్లక్ష్యంగా స్వామి వారి ఉత్సవాలు నిర్వహించడానికి వీల్లేదు అన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములై బాధ్యతగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలను ఎన్నడో లేనివిధంగా ఘనంగా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని పురాతన ఆలయాల పరిరక్షణ కొరకై ప్రతినిత్యం వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# ఆక్రమ లేఅవుట్లపై చర్యలు కొనసాగేనా?

### అక్రమాలపై కొరడా ఝుళిపిస్తున్న తహసీల్దార్ కు అభినందనలు

### బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు లేఅవుట్లలో జరుగుతున్న అక్రమాలపై బీఎస్పీ తహసీల్దార్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన గురువారం లేఅవుట్లను పరిశీలించి ఆక్రమార్కులకు హెచ్చరికలు జారీ చేయడం అభినందనీయమని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ఇళ్లు లేని బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన స్థలాలను బడా బాబులు ఆక్రమించుకుని, అమ్మి సొమ్ము చేసుకున్నట్లు చాలా మంది ప్రజలు నా దృష్టికి తెచ్చారన్నారు. ప్రజల ఆవేదనను గ్రహించి పట్టణంలోని పలు లేఆవుట్లను పరిశీలన చేయగా అది వాస్తవమని తేలిందన్నారు. ఈ ఆక్రమాల్లో వైసీపీ నాయకులతో పాటు ప్రస్తుత టీడీపీ నాయకులు, మరికొంతమంది స్వార్థపరులు ఉన్నట్లు నా దృష్టికి వచ్చిందన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు ప్రభుత్వ లేఅవుట్లలోని స్థలాలను ఆక్రమించుకుని రియల్ ఎస్టేట్ దందా చేశారని ఆరోపించారు. ఈ అక్రమాలపై తహసీల్దార్ నాగరాజు, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఎట్టకేలకు స్పందించిన అధికారులు గురువారం మల్లాపురం, బీటీపీ లేఅవుట్లను పరిశీలించి, అక్రమార్కులకు హెచ్చరికలు జారీ చేయడం అభినందనీయమన్నారు. ఇది ఇలాగే కొనసాగి అక్రమార్కుల భరతం పడతారా? లేక ఇంతటితోనే ఆపేస్తారా? అనేది వేచి చూస్తామని ఆయన అన్నారు. నకిలీ పట్టాలు సృష్టించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటారా? లేదా ? అనేది నిలకడ మీద తెలుస్తుందన్నారు. కావున అధికారులు ఆక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## వైసిపి నుండి బిజెపిలోకి చేరిన వైఎస్సార్సీపీ యువజన నాయకుడు ఎర్రిస్వామి

### సాధారణంగా ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని ఉదిరిపికొండ గ్రామానికి చెందిన వైస్సార్సీపీ యువజన నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు మినుగా ఎర్రిస్వామి (అలియాస్ ధోని )బీజేపీ పార్టీ లో జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలోకి చేరడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిపాలన విధానం నచ్చి, ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి బీజేపీ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు, అలాగేబీజేపీ జిల్లా అధ్యక్షులు మాట తీరు అందరిని కలుపుకొని పోయే మంచి తనం కార్యకర్తలు కు భరోసా ఇచ్చే విధానం నచ్చి పార్టీలోకి చేరడం జరిగిందని వారు విలేకరులకు తెలియజేశారు.

## నూతన పాటి వెంకట్ నాయుడు మృతికి నివాళులు అర్పించిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం టిడిపి మండల యువ నాయకుడు నూతన పాటి శివ శంకర్ నాయుడు తండ్రి నూతన పాటి వెంకట్ నాయుడు అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి మృతుడు వెంకట్ నాయుడుకు నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కూడేరు సర్పంచి భర్త చిన్న ఈశ్వరయ్య, జయప్రకాష్ గౌడ్, బాటా వెంకటేశు, బొమ్మయ్య, గొల్ల వెంకటేష్, గెండి రామాంజనేయులు, కుమ్మరి గోవిందు, సుధాకర్ నాయుడు తోపాటు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆయాకు న్యాయం జరిగేంత వరకు మా పోరాటాలు ఆపము - అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబునీస



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని శారద నగర్ అంగన్వాడీ కేంద్రంలో ఆయాగా విధులు నిర్వర్తిస్తున్న కె పరిమళ గత 11 సంవత్సరాలుగా పదవ తరగతి అర్హతతో ఆయాగా పనిచేస్తుంది. అప్పట్లో అంగన్వాడి టీచర్ పోస్టు లేకపోవడంతో ఆయాగా కొనసాగింది. తదుపరి తాను పదవ తరగతి ఉత్తీర్ణత చెందినందున పదోన్నతి కావాలని గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నానని తెలిపారు. దీంతో ఆర్డీవో కార్యాలయం వద్ద చంటి బిడ్డతో నిరసన పోరాటం నిర్వహించింది. ఈ పోరాటానికి సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు మాబునిషా మద్దతు పలుకుతూ న్యాయం కోసం పోరాటం కొనసాగించారు. దాదాపు రెండు గంటల పాటు ఈ నిరసన కార్యక్రమం జరిగింది. తదుపరి సిడిపిఓ లక్ష్మి నిరసన కార్యక్రమం వద్దకు చేరుకోగా జరిగిన విషయాన్ని జిల్లా అధ్యక్షురాలు, ఆయా విషయం తెలిపింది. తాము కోర్టు లో పోరాడి అంగన్వాడీ పోస్టు ఇమ్మన్న ఆర్డర్ కాపీను ఎందుకు ఇవ్వలేకపోతున్నారని వారు గట్టిగా ప్రశ్నించారు. అనంతరం సిడిపిఓ లక్ష్మి మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వులు అందిన తర్వాత, కచ్చితంగా పరిమళ కు అంగన్వాడి టీచర్ పోస్టులు ఇస్తామని వారు హామీ ఇచ్చారు.

# క్లస్టర్ లెవెల్ సమావేశ నిర్వహణ ఉత్తర్వులు రద్దు చేయాలి.. యుటిఎఫ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు గత రెండు రోజుల క్రితం ఇచ్చిన ప్రతి నెల 3వ శనివారం మధ్యాహ్నం పాఠశాల సముదాయాల సమావేశ నిర్వహణ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డీఈవో ప్రసాద్ బాబును కలిసి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్యలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం మధ్యాహ్నం నిర్వహించ తలపెట్టిన పాఠశాలల సముదాయ సమావేశాలు ఉపాధ్యాయులకు పాఠశాలల సముదాయ సమావేశానికి చేరుకోవడానికి ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కోవాలి. పాఠశాలలో మధ్యాహ్న భోజనం తరువాత ఈ యాప్ లో అటెండెన్స్ వేసి తిరిగి పాఠశాల సముదాయ సమావేశానికి చేరుటకు 10 నుంచి 20 కిలోమీటర్లు ఉన్న దూరం ప్రయాణం చేయడానికి ఎక్కువ సమయం పడుతుందని మధ్యాహ్న సమయాలలో ప్రయాణం చేయడానికి రవాణా సదుపాయాలు లేక ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురికావాల్సి ఉంటుందని మరీ ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు సమావేశాలకు చేరుకోవడం చాలా కష్టతరమని ఆ సమయంలో విద్యార్థులు తమ ఇళ్ళకు గాని, వేరే ఊర్ల నుంచి కాలినడకన వచ్చినవారు తిరిగి వారి ఊర్లకు వెళ్లడానికి గానీ మధ్యాహ్న సమయం సౌకర్యవంతం కాదని వారు తెలిపారు. అలాగే సాయంత్రం 5 గంటల వరకు సమావేశము ముగించుకొని గ్రామీణ ప్రాంతాల నుండి వెళ్లడానికి ప్రయాణ సదుపాయాలు ఉండవని ఈ విషయాన్ని మరొకసారి పునః పరిశీలించాలని కోరామని తెలిపారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు తీసుకుంటున్న ఇటువంటి అసంబద్ధమైన నిర్ణయాలను అశాస్త్రీయమైన ఆలోచనలను విడనాడాలని యుటిఎఫ్ జిల్లా శాఖగా డిమాండ్ చేస్తున్నామని విద్యార్థులకు గాని ఉపాధ్యాయులకు గాని శిక్షణా తరగతులు వారికి పూర్తిస్థాయిలో ఉపయోగపడే విధంగా ఉండాలి తప్ప, ఇలా అరకొరగా శిక్షణా తరగతులు పెట్టడం చాలా దురదృష్టకరం. ఈ విధమైన చర్యలు అటు విద్యార్థుల దృష్ట్యా ఇటు ఉపాధ్యాయుల దృశ్య వారి సమయాన్ని వృథా చేయడం, వ్యయ ప్రయాసలతో కూడుకున్న చర్య తప్పదీని వల్ల ఏ విధమైనటువంటి ప్రయోజనాలు కలగవని తెలిపారు. విద్యాశాఖ అధికారులు తీసుకున్న చర్యల వల్ల విద్యార్థులకు గాని ఉపాధ్యాయులకు గాని ప్రయాణ సమయంలో ఏవైనా ప్రమాదాలు జరిగితే వాటికి అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలియజేశారు. అలాగే 2004 మే నెలలో జరిగిన సాధారణ ఎన్నికల నిర్వహణలో పాల్గొనిన ఉపాధ్యాయులకు ( ఎన్నికల సిబ్బందికి) సంపాదిత సెలవులు వారి సర్వీస్ రిజిస్టర్ లలో నమోదు చేయుటకు సంబంధిత డిడిఒ లు డీఈఓ గారి ఉత్తర్వులను అడుగుతున్నారనీ కావున ఇప్పటికైనా తగు ఉత్తర్వులను ఇచ్చి ఉపాధ్యాయులకు (ఎన్నికల సిబ్బందికి) న్యాయం చేయవలసినదిగా యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏసీ గోవింద నాయక్ జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య సహాధ్యక్షురాలు సరళ జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్ నాయకులు శ్రీనివాసులు పవన్ కుమార్ ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి.

### - నియోజకవర్గ నిరుద్యోగులకు సూచించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణం లోని మధుగిరి ప్రధాన రహదారి లో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద వచ్చే శనివారం మేఘ జాబ్ మేళా ను నిర్వహిస్తామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మేఘ జాబ్ మేళను సద్వినియోగం చేసుకొని, జీవితంలో స్థిరపడాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, గుండుమల తిప్పేస్వామి నిరుద్యోగ యువతకు సూచించారు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కార్పొరేట్ కంపెనీల వారు మేఘ జాబ్ మేళ ధ్వారా ఉద్యోగాలు కల్పిస్తారని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ విద్యావంతులను సధ్వినియోగం చేసుకోవాలన్నారు.



# జాతీయ సమైక్యత శిబిరానికి విద్యార్థి కె.హేమంత్ కుమార్ ఎంపిక

### - ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.కామ్ తృతీయ సంవత్సరం విద్యార్థి కట్టుబడి హేమంత్ కుమార్ జాతీయ సమైక్యత శిబిరానికి (ఎన్.ఐ.సి.) ఎంపికైనట్లు ప్రిన్సిపల్, డా. కె. ప్రభాకర్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా కళాశాలలో బీ.కాం., మూడవ సంవత్సరం చదువుతున్న హేమంత్ కుమార్ మహారాష్ట్ర లోని శివాజీ యూనివర్సిటీ కొల్హాపూర్ లో ఫిబ్రవరి 16 నుండి 22వ తేదీ వరకు జరిగే జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొంటాడని తెలిపారు. మనదేశ వారసత్వ, సంస్కృతి, ఆచార, సంప్రదాయాలు, సాంస్కృతిక ప్రదర్శన కార్యకలాపాలు, యువకులు, విద్యార్థులకు అవగాహన, సామాజిక సేవలు, దేశ సేవ, దేశ అభివృద్ధి మరియు జాతియ సమగ్రతకు పాటు పడేలా భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాల మంత్రిత్వ మరియు క్రీడాశాఖ,ఎన్.ఎస్.ఎస్. ప్రాంతీయ డైరెక్టరేట్, పూణే ల అధ్వర్యంలో జాతీయ సమైక్యత సిబిరం నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ తో పాటు ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.గోపాల్ నాయక్, పలువూరు అధ్యాపకులు, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కె.హేమంత్ కుమార్ ను అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే కార్యక్రమం

**- 39వ డివిజన్‌లో ఎక్కడిక్కడ సమస్యలకు పరిష్కారం**

**- ప్రజల పట్ల బాధ్యతగా పని చేసే ప్రభుత్వం ఇది..ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారానికి మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం వేదికగా మారుతోంది. రాష్ట్రంలో ఎవరూ చేయని విధంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతివారంలో రెండు మూడు రోజులపాటు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నారు. ఇవాళ 39వ డివిజన్లో మీ ఇంటికి -మీ ఎమ్మెల్యే కార్యక్రమం జరిగింది. ఉదయం 7 గంటల నుంచి అధికారులతో కలసి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా హౌసింగ్ సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. అలాగే డ్రైనేజీ, స్ట్రీట్ లైట్ల సమస్యలు కాలనీలో ఉన్న పరిస్థితులను అక్కడి ప్రజలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని వారికి త్వరలోనే ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో జగనన్న హౌసింగ్ లేఔట్ ల పేరుతో పెద్ద ఎత్తున ఇళ్లు ఇస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారునికి కూడా ఇల్లు ఇవ్వలేదన్నారు. పేద ప్రజలకు ఇది తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఒక ఖచ్చితమైన ప్రణాళికతో ఇళ్లు నిర్మాణాలు చేపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో నడుస్తున్న ఈ ప్రభుత్వం ప్రజల పట్ల బాధ్యతగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మరోవైపు కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఎన్నో సమస్యలు తెలుసుకుంటున్నామని అధికారులు అంతా క్షేత్రస్థాయిలో ఉండటం వలన ప్రజలకు చేరువౌతున్నామని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలా స్వామి, 39 డివిజన్ టిడిపి ఇంచార్జ్ చేపల హరి, డివిజన్ నాయకులు నగేష్ నాయుడు, మల్లెల జయరాం, లక్ష్మీ నారాయణ, నూర్ మహమ్మద్, నజీర్, రామారావు, కరీం, బోయ శ్రీనివాసులు, నరేష్, జమీర్, సోమశేఖర్, బిజెపి నాయకుడు రత్నమయ్య, జనసేన నాయకులు ఇమామ్ హుస్సేన్, పవన్, కార్పొరేటర్ బాలాంజినేయులు, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్ రాయల్ మధు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీ నరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, టీడీపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మాజీ కార్పొరేటర్లు రాజారావు, సరళ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, టీడీపి నాయకులు మణిరవి, గోపాల్ గౌడ్, వేలూరు మారుతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం



రాయదుర్గం, మేజర్ న్యూస్ : కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున అన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో ఉన్న అన్ని వామపక్షపార్టీలు ఈనెల 14 నుండి 20 వతేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమిలో ఉన్న బీజేపీ, కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మన రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని ఆరోపించారు. కూటమిలో భాగస్వామ్యులైన టీడీపీ, జనసేన పార్టీలు కూడా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాష్ట్రానికి జరిగిన అన్యాయం పై నోరుమెదపకుండా సాగిలపడి బీజేపీ చెప్పిన దానికి జీ హుజూర్ అంటూ ఏపీ ప్రజలను వంచించారని మండిపడ్డారు. దీనికి నిరసనగా చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

## వికలాంగుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం..

**- ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో యుడి ఐడి అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం**

**- జిల్లా కలెక్టర్ కు రేడియో అనంత మిత్ర ఫోన్ ఇన్ ద్వారా ఫిర్యాదు చేసిన హరినాథ్ రెడ్డి**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో యు డి ఐ డి వికలాంగులకు ప్రత్యేకంగా అందించే కేంద్ర ప్రభుత్వ గుర్తింపు కార్డు అందించడంలో ఆసుపత్రి యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు హరినాథ్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు గురువారం అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రోజు వెళ్లినా కూడా అక్కడి సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, తమకు యు డి ఐ డి అందించడంలో ఆసుపత్రి ఉద్యోగి అందుబాటులో ఉండడం లేదంటూ ఫిర్యాదు చేశారు. ఈ అంశానికి సంబంధించి అనేకసార్లు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉన్నతాధికారికి వినతి పత్రాలు సమర్పించిన ఆయన కూడా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని కలెక్టర్ కు తెలియజేశారు. దీంతో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని రణకుమార్ అనే ఉద్యోగి తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎప్పుడు వెళ్లిన అందుబాటులో ఉండడం లేదంటూ ఫిర్యాదు చేశారు.

## సాగునీటి ప్రాజెక్టుల మహాసభలను జయప్రదం చేయండి

**- జిల్లా రైతుసంఘము ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాయలసీమ నెల్లూరు, ప్రకాశం జిల్లాల సాగునీటి ప్రాజెక్టుల మహాసభను జయప్రదం చేయండి జిల్లా రైతుసంఘము ప్రధానకార్యదర్శి సి. మల్లికార్జున పిలుపు నిచ్చారు. ఏపీ రైతు సంఘం అనంతపురం జిల్లా సమితి విస్తృత స్థాయికౌన్సిల్ సమావేశాన్ని స్థానిక సీపీఐ కార్యాలయంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ రైతు సంఘం అనంత జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున మాట్లాడుతూ రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల ను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించాలని ఈనెల 22,23 వ తేదీన కడప లో జరిగే రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, ప్రాజెక్టుల మహా సభను జయప్రదం చేయాలన్నారు. కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమకు శాశ్వత విముక్తి కల్పించడానికి పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధులు కేటాయించి ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి త్రాగునీరు కల్పించే దిశగా, నికర జలాలు కేటాయించాలనే లక్ష్యంతో మరో మారు ఉద్యమించే దిశగా కడపలో ప్రాజెక్టుల సదస్సు జరుపుకుంటున్నామన్నారు. కరువు సీమకు కృష్ణ జలాలే ఏకైక శరణ్యమని గతంలోనే రైతు సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేశాయని ఆ పోరాటాల ఫలితంగా హంద్రీనీవా ,గాలేరు ,నగరి, ప్రాజెక్టులను తీసుకొని వచ్చారన్నారు. కానీ నేటికీ ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాయలసీమ పేరు చెప్పి అన్ని ప్రాజెక్టుల ను పూర్తి చేస్తున్నామన్నారు. గాని రాయలసీమలో ఉండే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు. వరుస కరువుతో ఇబ్బందులు పడుతూ వేసిన పంటలు పండక అప్పులు ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలు, ఆకలి చావుల, వలసలకు నిలయమైందన్నారు. అనంత జిల్లాలో 3.45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీనీవా ప్రాజెక్టును ఆదిలోనే చంపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాలువను 10వేల క్యూసెక్కుల కు పెంచి సాగు భూములకు నీరు ఇవ్వకుండా ఇప్పుడు రెండవ దశ కాలువకు లైనింగ్ చేయడానికి పూనుకున్నారని కాలువకు లైనింగ్ చేస్తే జిల్లా రైతులకు ఉరితాడు బిగించినట్లు అవుతుందన్నారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి ఆయకట్టుకు పిల్లకాలువలుఏర్పాటుచేసి సాగు నీరు ఇవ్వాలని ఉద్యమించ డానికి అలాగే రాయలసీమ జిల్లాలో ఉన్న అన్ని సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించే వరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పోరాటాలను నిర్వహిస్తామన్నారు. ఈ ప్రాజెక్టుల మహాసభ ను జయప్రదం చేయాలన్నారు. ఈ మహాసభకు అధిక సంఖ్యలోరైతుమేధావులు,రైతుమేలు కోరే విశ్రాంత ఇంజనీర్లు,రైతుప్రతినిదులు,రైతులు,కౌలురైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరడమైనది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి రామకృష్ణ ,బండి రామకృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు, వీటి రామాంజనేయులు, నీళ్లపాళ్ల రామకృష్ణ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము ,జిల్లా రైతు సంఘం నాయకులు మధుయాదవ్ , చలపతి, గోపాల్, బండివెంకటరాముడు, ప్రసాదు, వెంకటరాముడు చిన్న కుల్లాయప్ప, చిన్ని కృష్ణుడు, రమణనాయక్త దితరులు పాల్గొన్నారు.

## ఏపిలో కులగణన చేపట్టాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో సిపిఐ కార్యాలయం నందు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో బలిజ సంఘం జిల్లా నాయకులు పూల రమణ, రజక సంఘం నాయకులు దేవేంద్ర, సిపిఐ జిల్లా నాయకులు గోవిందు, నియెజకవర్గ కార్యదర్శి వీరభద్రయ స్వామి సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్ మైనార్టీ నాయకులు మాబు,నూర్ మహ్మద్, మస్తాన్ కురుబ సంఘం నాయకులు సోమశేఖర, లింగన్న, రామప్ప, మల్లి కార్జున, వాల్మీకి సంఘం నాయకులు సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంచారజాతి నాయకులు, బుఢగ జంగం నాయకులు, క్రిస్టియన్ మత పెద్దలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ హాజరై మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణ, బీహార్ రాష్ట్రాల తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కుల గణన చేపట్టాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కుల గణన జనాభా సంఖ్య పూర్తి చేసి నివేదిక కూడా సమర్పించారు. దాని ప్రకారం బిసి జనాభా 46.25 ఎస్సీల జనాభా 17.4 3 ఎస్టీల జనాభా 10.45 ముస్లిం మైనార్టీలు బీసీలు 10.8 ముస్లిం మైనార్టీ బీసీలతో కలిపి మొత్తం బీసీలు 56.33 ముస్లిం మైనార్టీ ఓసీలు 2.48% ముస్లిం మైనార్టీలు 12.56% ఓసీల జనాభా 15.79 శాతం తెలంగాణలో ఉంది. అందువల్లనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల్లో బీసీలకు 47% రిజర్వేషన్లు అమలు జరుపుతామని అసెంబ్లీలో హామీ ఇచ్చారు. భారతదేశంలో జాతీయ ఫలాలు ప్రతి కులానికి అందేటట్లు పంపకాలు చేయాలని అప్పుడే వారు సంపన్నులవుతారని అన్నారు. ఓసి, బిసి, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీలు అందరం కూడా దీనిపై పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అప్పుడే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తల దించుతాయని, అట్టడుగు వర్గాల వారికి సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, ఉపయోగపడుతుందని దీనికి మనందరం నడుం బిగించాలని జగదీష్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు స్వామి దాస్, ఎం హెచ్ పి ఎస్ మైనార్టీ నాయకులు ఫిరోజ్ ఖలీల్ భాషిద్, జన జాగరణ కమిటీ నాయకులు శంషుద్దీన్, అత్తర్ ఎస్సీ ఎస్టీ మైనారిటీ బిసి నాయకులు ఆలం నవాజ్, క్రిస్టియన్ సంఘం నాయకులు సాల్మన్ రాజు, రాజు సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసులు, కుళ్లాయప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, మండల కార్యదర్శి రాము రాయల్, ఏఐటియుసి ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్షులు సురేష్, మల్లయ్య వంశీ ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మనీ, రోహిత్ ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు రైతులకు చేరాలంటే రైతుకు విశిష్ట నంబర్ తప్పనిసరి

**- మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప**



మడకశిర, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ఆధార్ తరహాలోని రైతుకు కూడా రైతు ప్రత్యేక గుర్తింపు నంబరు ఇవ్వాలని నిర్ణయించిందని, భూమి ఉన్న ప్రతి ఒక్క రైతుకు రైతు ప్రత్యేక గుర్తింపు నంబర్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక పట్టణం లోని రైతు సేవా కేంద్రం వద్ద గురువారం వ్యవసాయ అధికారి తిమ్మప్ప ఆధ్వర్యంలో రైతు విశిష్ట నంబర్ నమోదు ప్రక్రియ ను ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిస్ రిపోర్టర్లు నమోదు చేసిన తర్వాత ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య ద్వారానే ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్ నగదు చెల్లింపు చేస్తారన్నారు.. నమోదు కొరకు రైతు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డు లింక్ అయినా ఫోను తీసుకెళ్లి నమోదు చేయవచ్చు. ప్రస్తుతం భూమి ఉన్న ప్రతి రైతుకు మాత్రమే నమోదు చేస్తున్నామని, భవిష్యత్తు లో కౌలు రైతులకు, అదేవిధంగా వ్యవసాయ కూలీలకు కూడా ఈ రైతు విశిష్ట నంబర్ వర్తిస్తుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు సేవ కేంద్రం అధికారిణి స్రవంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మభ్యపెట్టే మాటలు వద్దు...

# నీవు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పు

### - ఎమ్మెల్యే దగ్గుపాటి హామీలు నిలుపుకో
### - నగర అభివృద్ధి చేసిన ఘనత వైసీపీ దే
### - నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మభ్యపెట్టే మాటలు వద్దని 8 నెలలలో నీవు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు లతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ప్రజల వద్దకు వెళ్లి గత ప్రభుత్వంలో అభిరుద్దే జరగలేదని పదేపదే మాట్లాడుతుండటాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. గత వైసీపీ పాలనలో నగరంలో అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేసిన అభిరుద్ది చిన్న పిల్లలను అడిగినా చెపుతారాన్నారు.మీరు వెళ్తున్న రోడ్లు మీరు చూస్తున్న కాలువలు అభిరుద్ది చేసింది వైసీపీ హయాంలోనే అని నగర అభివృద్ధి కోసం వైసీపీదే అని అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రూ.1045 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు ఐదేళ్ల పాలనలో జరిగాయన్నారు.18 నెలలలోనే రూ.300 కోట్లతో బళ్లారి బైపాస్ నుండి పంగల్ రోడ్ వరకు నగరం మీదుగా 4 వరసల రహదారితోపాటు టవర్ క్లాక్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి, అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించిన ఘనత మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు.మీరు చెపుతునట్లు సుభాష్ రోడ్డు లో ఎక్కడన్నా ఒంపులు ఉంటే మీ ఐదేళ్ల పాలనలో వాటిని సరిదిద్దితే చాలన్నారు.అదే విధంగా రూ.90 కోట్లతో గుత్తి రోడ్ ను నాలుగు వరసల రహదారిగా తీర్చిదిద్దడం, 11కోట్లతో ఎన్టీఆర్ మార్గ్, రూ.300 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణం, ఎన్ క్యాప్,14వ ఆర్థిక సంఘం నిధులు రూ68.72 కోట్లు,జనరల్,జీజీఎంపీ నిధులు 49.50 కోట్ల వ్యయంతో పలు అభిరుద్ది పనులు చేపట్టడం,రూ.19 కోట్లతో సీడీ ఆసుపత్రి అభిరుద్ది తోపాటు 6 అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మాణం వంటి ఎన్నో అభిరుద్ది పనులు వైసీపీ ఐదేళ్ల పాలనలో అనంత వెంకటరామిరెడ్డి హయాంలో చేపట్టరని,మీకు కావాలంటే అధికారుల నుండి రిపోర్టులు కూడా తెప్పించుకోవచ్చని సూచించారు.అదే విధంగా రూ.25 కోట్ల స్పెషల్ గ్రాంట్ తీసుకువచ్చి ఇప్పటికే రూ.7 కోట్ల పనులు కూడా పూర్తి చేయడం జరిగిందని,మీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెనక్కు వెళ్లిన మిగిలిన నిధులను మీరు తీసుకువచ్చి అభిరుద్ది చేస్తే హర్షిస్తామన్నారు.నగరంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రముఖ బ్రాండెడ్ షాప్ బ్రాంచ్ లు వస్తున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పడం హాస్యాస్పదమని,ఐదేళ్ల వైసీపీ పాలనలోనే అనేక బ్రాండెడ్ షాప్ బ్రాంచ్ లు నగరంలో ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎన్నికల సమయంలో ఇచ్చిన డంప్ యార్డ్ తరలింపు,ప్రోటాక్షన్ వాల్ నిర్మాణం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు హామీలు ఏమయ్యాయని,ప్రతిసారి ముఖ్యమంత్రి ని కలిశాను,మంత్రులను కలిశాను అని చెపుతున్నారని తప్పా ఒక్క రూపాయి తీసుకురాలేక పోతున్నారని మీ సీఎం,మీ మంత్రుల నుంచి కుడా స్పందన లేదన్నారు. సిఎంఆర్ఎఫ్ నిధులు 8నెలల్లో 60లక్షలు తీసుకొని వచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారని అప్పటి ముఖ్యమంత్రి జగన్ సహకారం తో అప్పటి ఎంఎల్ఏ అనంత వెంకటరామిరెడ్డి సీఎంఆర్ఎఫ్, ఎల్ఓ సి 6కోట్లు ఎక్కడా ప్రచారం లేకుండా ఇచ్చిన ఘనత దక్కుతుందన్నారు.అదే విధంగా 8 నెలలుగా ప్రజల వద్దకు వెళ్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెళ్లిన సందర్భంలో రామ్ నగర్ డ్రైనేజీ సమస్య హామీ ఏమైంది,నేషనల్ పార్క్ ను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్న హామీ ఏమైంది,ట్రాఫిక్ ఉన్న ప్రాంతాల్లో ఆర్ఓబి తీసుకువస్తామన్న హామీ ఏమైంది,మైనార్టీల కోసం కమ్యూనిటీ హాల్, బీసి భవన్, నిర్మాణ హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు.ముద్దాలపురం వద్ద ఉన్న నీటి శుద్ధి కేంద్రంలో 16 ఎం ఎల్ డి వాటర్ ప్లాంట్ 2017లో అమృత్ స్కీమ్ కింద గత ప్రభుత్వం లోనే 90 శాతం పైగా పూర్తి చేయడం జరిగిందన్నారు.అదే విధంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బయో మైనింగ్ లో అవినీతి జరిగిందని మాట్లాడుతున్నారని,వీటిపై విచారణ జరిపించాలని తాను కలెక్టర్ కు పిర్యాదు చేశానని,పూర్తి విచారణ జరిపించిన తర్వాతేనే బిల్లులు చెల్లించాలని ప్రస్తుత కమిషనర్ కు సూచిస్తున్నామన్నారు.పదే పదే గత పాలనలో అవినీతి జరిగిందని స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతున్నారని మీ ప్రభుత్వమే అధికారంలో ఉందని చేతనైతే విచారణ జరిపించాలని,బురదచల్లే రాజకీయాలు చేస్తే సహించమని ఆయన స్పష్టం చేశారు. టిడ్కో ఇళ్లను రెండు, మూడు నెలల్లో ప్రజలకు ఇళ్లలో చేరే అవకాశం కల్పిస్తామని 6నెలలు అవుతున్నా కనీసం ఒక్క ఇళ్లు కూడా అప్పగించలేదన్నారు. ఈ సమావేశం లో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ వైసీపీ పాలనలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగరంలో రూ.1045 కోట్లతో ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు అభిరుద్దితోపాటు మౌలిక సదుపాయాలు కలనకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. కూటమి 8 నెలల పాలనలో ఏమి అభిరుద్ది చేశారో చెప్పాలని ప్రశ్నించారు.సమావేశంలో కార్పోరేటర్లు శేఖర్ బాబు,రహంతుల్లా, ఇషాక్,కమల్ భూషణ్,శ్రీనివాసులు,అనిల్ కుమార్ రెడ్డి, లాలూ,కో అప్షన్ సభ్యులు షంషుద్దీన్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు, నాయకులు సుబ్బారావు గంగాధర్, దాదా ఖలందర్, రామచంద్ర, కెవిం బాషా , సీనా పాల్గొన్నారు.





## ప్రజా సామ్యసాధానికి పత్రికా, మీడియా రంగం మూలస్థంబాలు

# సమాజాభివృద్ధిలో జర్నలిస్టు పాత్ర చాలా కీలకం

### - వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ - జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలి
### - ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అద్యక్షుడు ఐవీ సుబ్బారావు - ఏపీయూడబ్ల్యూజే సంక్షేమ నిధికి రూ.లక్ష ప్రకటించిన పరిటాలశ్రీరామ్

ధర్మవరం మేజర్ న్యూస్:సమాజంలో మార్పులు తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని, వారు తమ బాధ్యతలను నిర్వర్తించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెట్యార్డ్ సమీపంలోని సీఎన్బీ పంక్షన్ హాల్లో గురువారం ఏపీయూడబ్ల్యూజే ధర్మవరం రెవిన్యూ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో జిల్లా విస్తృతస్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు మంత్రితో పాటు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీసుబ్బారావు, ఐజేయూ జాతీయ కార్యదర్శి సోమసుందర్, ధర్మవరం నియోజకవర్గటీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిలు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఏపీయూడబ్ల్యూజే నాయకులు, సభ్యులు బారీ ఎత్తున తరలివచ్చారు. ఏపీయూడబ్ల్యూజే సత్యసాయి జిల్లా అద్యక్షుడు పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో మంత్రి సత్యకుమార్యాదవ్ మాట్లాడుతూ... పత్రిక, మీడియారంగం ప్రజా సామ్య సౌధానికి నాల్గా స్తంభమని ప్రజలకు సంబంధించిన సమస్యలను వెలికితీయడంలో పత్రికలదే ప్రధాన పాత్ర అన్నారు.స్వాతంత్రం సిద్దించడంలో కూడా ఆనాడు పత్రికలు పోషించిన పాత్ర ఎం తో ఉందన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా జర్నలిస్టులు తమ కర్తవ్యాన్ని నెరవేర్చుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదిగా పనిచేస్తున్నారన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారి బాధ్యతలు నిర్వర్తించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులు రాసేవార్తలు వాస్తవరూపంలో ఉండాలని అప్పుడే అవి ప్రజలకు ఎం తో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. జర్నలిస్టులకు హెల్త్ స్కీం ద్వారా వైద్యసేవలు అం దిస్తున్నామన్నారు. ప్రభుత్వ పరంగా చేయాల్సిన లబ్దిని చేకూర్చుతామన్నారు. అదేవిధంగా రైల్వే పాసుల సమస్యను కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిల్లా ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం జిల్లా కేంద్రం, పుట్టపర్తితోపాటు ధర్మవరంలో కూడా స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే జర్నలిస్టుల సమస్యలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించామన్నారు.అదే విధంగా అర్హులైన జర్నలిస్టులకు ఇంటిస్థలాలతో పాటు ఇళ్లు నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీసుబ్బారావు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమాన్ని ఏ మాత్రం పట్టించుకోలేదని అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తగిన గౌరవం, గుర్తింపు మాత్రం ఉందన్నారు.ప్రస్తుతం ఇప్పటికే జర్నలిస్టుల సమస్యలపై గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని వాటి పరిష్కారం కోసం



కృషిచేయాలన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.., వ్యవస్థను సరైన గాడిలో పెట్టే శక్తి సామర్థ్యం ఒక మీడియా రంగానికేఉందన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పత్రికా మీడియా ద్వారా తెలియజేస్తూ వాటి పరిష్కారానికి జర్నలిస్టులు ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే ధర్మవరం డివిజన్ కమిటి సంక్షేమానికి పరిటాలశ్రీరామ్ రూ.1లక్ష ప్రకటించారు. జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో జరిగే తప్పు ఒప్పులను ప్రజలకు తెలియజేప్పడంలోజర్నలిస్టులతే కీలకపాత్ర అన్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను, అవినీతి అక్రమాలనువెలికి తీస్తూ సమాజం కోసం పాటుపడుతున్న పాత్రికేయులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అనంతరం మంత్రి సత్యకుమార్ తోపాటు పరిటాలశ్రీరామ్, చిలకం మధుసూదన్రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావుతో పాటు పలువురిని జిల్లా.. దర్మవరం డివిజన్ కమిటి సభ్యులు శాలువ కప్పి సన్మానించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి తమవంతుగా సహకరించిన దాతలైన సందా రవి,

గొర్తి సుధాకర్నాయుడు ఆయన సతీమణి గొర్తి భారతీదేవిలను కూడా కమిటి సత్కరించింది. ఈ సదస్సులో ఆర్డీఓ మహేశ్, ఐజేయూ జాతీయ కార్యదర్శి సోమసుందర్, ఏపీ ఎలక్ట్రానికిమీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ. ఏపీయూడబ్ల్యూజే అనంతపురం, కర్నూల్ జిల్లాల అద్యక్షులు పయ్యావుల ప్రవీణ, రాజు, సత్యసాయిజిల్లా ప్రదానకార్యదర్శి బాబు, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు జీవీనారాయణ, ఐజేయూ సభ్యులు శ్రీనివాసులు, ఎలక్ట్రానిక్ మీడియా సత్యసాయిజిల్లా అధ్యక్షుడు హరికృష్ణ, ఏపీయూడబ్ల్యూజే ధర్మవరం డివిజన్ అద్యక్షులు జానపాటి మోహన్, ప్రధాన కార్యదర్శి జాంపుల అజయ్ కుమార్ నాయుడు,జిల్లాలోని ఏపీయూడబ్ల్యూజే సభ్యులు పాల్గొన్నారు.

# యుడిఐడి కార్డులను అందించండి

### వికలాంగుల ఏడీకివికలాంగుల సంక్షేమ సంఘం వినతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వికలాంగులకు ఇచ్చే యు డి ఐ డి యూనిక్ డిజేబుల్ ఐడి కార్డుల, విషయంలో కలెక్టర్ తో ఫోన్ ఇన్ లైవ్ కార్యక్రమంలో మాట్లాడిన ఉమ్మడి అనంతపురం జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ హరినాథ్ రెడ్డి. ఈరోజు ఉదయం అనంతపురం ఆకాశవాణి రేడియో స్టేషన్లో వైద్య ఆరోగ్య సేవలోని సమస్యలను కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ గారు ప్రజలతో మాట్లాడిన ఫోన్ ఇన్ లైవ్ కార్యక్రమంలో వికలాంగులకు హాస్పటల్ నుండి వచ్చే యు డి ఐ డి కార్డులు గత సంవత్సరం నుంచి రాక వికలాంగులకు వచ్చే సంక్షేమ పథకాలు చాలామందికి రాక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఇదే విషయంపై మా %హ్యా% దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అసోసియేషన్ ఎన్నోసార్లు అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో సూపరింటెండెంట్ కి లిఖితపూర్వకంగా ఇచ్చిన వారి నుంచి సరైన సమాధానం లేక ఈరోజు కలెక్టర్ తో లైవ్ లో మాట్లాడడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ గారు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఉన్న సూపర్డెంట్ వారితో మాట్లాడి ఆన్లైన్లో అప్లై



చేసుకున్న డేటాను దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి తో మరియు హాస్పిటల్ యాజమాన్యం తో తెప్పించుకొని వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ చూపారు ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సాకె ఆంజనేయులు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు , నాగరాజు, రసూల్ పాల్గొన్నారు దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వినోద్ కూడా స్పందించి వెంటనే యూ డి ఐ డి కార్డుల జారీ చేయడంలో సహాయ సహకారాలు అందించడం జరిగింది.



## పేద మహిళకు నిత్యవసరాలు పంపిణీ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి పేద మహిళ కుటుంబానికి నిత్యవసరాలను అందించారు. ఆజాద్ నగర్ కు చెందిన భాను అనే మహిళ భర్త మూడు నెలల క్రితం మరణించారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఆమె కుటుంబాన్ని పరిశీలించిన నిర్మలమురళి బుధవారం 2 నెలలకు సరిపడా 33 రకాల నిత్యవసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ కష్టంలో ఉన్న కుటుంబానికి సహాయం చేయడం మానవ ధర్మమని గుర్తు చేశారు. సహాయంతో కూడిన భరోసా కల్పించినప్పుడు ఆపదలో ఉన్న వారికి మనోధైర్యం వస్తుందన్నారు. వీలున్న ప్రతి ఒక్కరు అవసరంలోనూ ఆపదలోన ఉన్నవారికి సహాయం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సిపిఐ పార్వతమ్మ కాలనీ కార్యదర్శి మునాఫ్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సమస్యల పరిష్కారం కోసమే మహాశక్తి సొసైటీ..



రామగిరి మేజర్ న్యూస్ : సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై చట్టపరిధిలో మహిళల హక్కుల గురించి మహిళల అవగాహన కల్పించడం కోసమే మహాశక్తి సొసైటీ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సమావేశాన్ని ఏర్పాటుచేశారు. అవగాహన సదస్సు సమైక్య, సొసైటీ అధ్యక్షురాలు సుబ్బమ్మ , ప్రధాన కార్యనిర్వహణ అధికారి ఆధ్వర్యంలో కనగానపల్లి మండలం సోమర వాండ్లపల్లి గ్రామం గురువారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ త్రాగుడు, గృహహింస, మహిళల అనారోగ్యాల పట్ల మహిళలకు అవగాహన కల్పించారు. మహిళల సమస్యల పరిష్కారం కోస మహాశక్తి సొసైటీ నీ సంప్రదించి పరిష్కార మార్గం వైపు ముందుకు వెళ్లాలని మహాశక్తి సి ఈ ఓ రమీజా సిబ్బంది పేర్కొన్నారు. చట్టాలపై అవగాహన కల్పిస్తూ, హింసకు గురవుతున్న ప్రతి మహిళ చట్టం ద్వారా ఎలా రక్షణ పొందవచ్చు అనేటువంటి విషయాలను ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు తెలియజేయడం జరిగింది. ఉచిత న్యాయ సేవా సదస్సులో పాల్గొన్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ , హాజరు కాగా, పాలకవర్గ కమిటీ సభ్యులు అలాగే సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వైస్సార్సీపీ నాయకుడు మృతి

### - నివాళులు అర్పించిన వైస్సార్సీపీ నాయకులు

మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ని సి కొడిగేపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి శారదమ్మ భర్త శ్రీనివాసులు ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటూ బుధవారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త ఈరలక్కప్ప, నాయకులు కలిసి గురువారం స్వగ్రామం కోడిగేహళ్లి గ్రామానికి వెళ్లి శ్రీనివాసులు భౌతికాయానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసులు కుటుంబసభ్యులను ఓదారుస్తూ, వైఎస్ఆర్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు వైస్సార్సీపీ నాయకులు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమ్మానపల్లి మూర్తి, మండల కన్వీనర్ రామిరెడ్డి, మండల ఎంపీపీ కవితా సత్యనారాయణ, సి కొడిగేపల్లి సర్పంచ్ కవిత అనిల్,జె సి ఎస్ కన్వీనర్ నాగేంద్ర,కదిరేపల్లి ఎంపీటీసీ నరసింహమూర్తి మెలవాయి ఎంపీటీసీ రామచంద్రప్ప, జిల్లెడుగుంట మంజునాథ్, కురుబ శేషాద్రి, బుల్లసముద్రం సుధాకర్, గుర్రప్ప కొండ శేఖర్,ప్రకాష్, సునీల్, బ్రహ్మానందరెడ్డి, శశిధర్, మూర్తి,కళ్ళు మరి రామంజి భరత్, తదితరులు పాల్గొన్నారు.



# జగన్‌కు చంచల్‌గూడా - మేయర్ వసీంకు రెడ్డిపల్లి జైలే..

### - మేయర్ వసీంకు టీడీపీ మైనార్టీ నాయకులు కౌంటర్ - మీ ఇంటి- మీఎమ్మెల్యే కార్యక్రమం చూసి వణికిపోతున్నారు
### - ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారు - మీ అవినీతి లెక్కలన్నీ బయటకొస్తాయన్న నాయకులు

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : వైసీపీ అధినేత జగన్ అవినీతి చేసి చంచల గూడా జైలుకు వెళ్లినట్టే.. మేయర్ వసీం కూడా రెడ్డిపల్లి జైలుకు వెళ్లక తప్పదని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ నాయకులు హెచ్చరించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి పై నగర మేయర్ వసీం చేసిన వ్యాఖ్యల మీద వారు తీవ్రంగా దించారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, సైఫుద్దీన్, మైనార్టీ నాయకులు జెఎం భాష, ఇస్మాయిల్ రాయల్ మధు ఇతర ముఖ్య నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్ మాట్లాడుతూ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం చూసి నగర మేయర్ వసీంకు వణుకు పుడుతోందన్నారు. ఒక సామాన్య కార్యకర్త కూడా ఉదయం 7 గంటలకే బయటికి రావాలంటే ఇబ్బంది పడుతారని కానీ ఒక ఎమ్మెల్యే ఉదయం ఏడు గంటలు కాకముందే ప్రజల్లోకి వచ్చి.. వారి సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. ఏదో ఎన్నికల కోసం వచ్చారు తర్వాత వెళ్లిపోతారని అంతా వైసీపీ నాయకులు అనుకున్నారని...కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి వారికి అవసరమైన పనులు చేస్తుండటం చూసి వారు ఓర్వలేకపోతున్నారన్నారు. పరిశ్రమల స్థాపన గురించి ఆయనకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సైఫుద్దీన్ మాట్లాడుతూ మీరు నగరంలో ఐదేళ్లపాటు చేసిన అవినీతి అక్రమాలు త్వరలోనే బయటకు వస్తాయన్నారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి రోడ్డు విస్తరణ పనులు ఇతర వాటిల్లో అవినీతి చేసిన విషయం గురించి అందరికీ తెలుసు అన్నారు. మీ కార్పొరేటర్లే స్వయంగా డంపింగ్ యార్డ్ అవినీతి గురించి ప్రస్తావించారన్నారు. వైసిపి హాయంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఆత్మహత్యలు పాల్పడ్డారని ఇవన్నీ మైనార్టీలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. ప్రస్తుతం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వెంబడి మైనార్టీలంతా నడుస్తున్నారన్నారు. మరో టిడిపి నాయకుడు జేఎం బాష మాట్లాడుతూ తప్పుడు వాగ్దానాలతో మీరు అధికారంలోకి వచ్చి ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఏపీ అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కావాలని జనం




నిర్ణయించారన్నారు. అనంతపురం నగరంలో కూడా అవినీతిమయమైన అనంత వెంకటరామిరెడ్డిని దూరం పెట్టారన్నారు. అనంతపురం నగరంలో ముస్లిం మైనారిటీ నాయకులం తా అర్బన్ ఎమ్మెల్యే వెంటాడుతున్నారని స్పష్టం చేశారు. పంచాయతీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇస్మాయిల్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు రంజాన్ మాసంలో ఒక గంట ముందే ఉద్యోగులు విధుల నుంచి వెళ్లే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జీవో ఇచ్చారంటే ఆయనకు మైనార్టీలపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోందన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా నిద్రపోయిన వైసిపి నాయకులు ఇప్పుడే మేల్కొన్నట్టున్నారన్నారు. ఐదేళ్లపాటు అధికారంలో ఉండి మీరు ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. వచ్చిన ఎనిమిది నెలల్లోనే గతంలో ఎప్పుడూ లేనివిధంగా నగరాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇది చూసి ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. టిడిపి నేత రాయల్ మధు మాట్లాడుతూ మీరు ఏ డివిజన్లో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశారో ఒకసారి చెప్పాలన్నారు. మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పకుండా ఎమ్మెల్యే దగ్గుపాటి పై విమర్శలు చేయడం సరైనది కాదన్నారు. మా డివిజన్లో సమస్యలు ఉన్నాయని గత మూడేళ్లుగా విన్నవించినా ఏ రోజు పరిష్కరించలేదన్నారు. కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి వచ్చిన తర్వాత అన్ని పనులకు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఒక రౌడీషీటర్, రేపిస్టు తండ్రిని చంపిన వ్యక్తులను పక్కన పెట్టుకొని మేయర్ మాట్లాడుతున్నారని విమర్శలు చేశారు. మరోసారి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి గురించి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు.

# మానవత్వాన్ని మరిచిపోయిన కుమారులు

### - అంత్యక్రియలకు కూడా రాని వైనం
### - మానవత్వంతో అంత్యక్రియలు చేపట్టిన శ్రీతులసీదామా వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు తిమ్మప్ప, వృద్ధులు



మడకశిర, మేజర్ న్యూస్ : మానవత్వం మచ్చుకైనా కనిపించని నేటి సమాజంలో తల్లి తండ్రి,బంధువులు, సోదరులు అనే బంధుత్వాలు మరిచి డబ్బు కోసం, ఆస్తుల కోసం కన్న తల్లి తండ్రి, సోదరులను కడతేర్చిన ఘటనలు నేటి సమాజంలో అనేకం. సాధారణంగా బంధువులు, మిత్రులు మరణిస్తే సహజంగా వారి మరణ వార్త మనం జీర్ణించుకోలేకపోతాం. అటువంటి ది నేటి సమాజంలో కన్న వాళ్ళు చనిపోతే చూడడానికి రాని కుమారులు బంధువుల వలన ఈ మానవత్వ సంబంధాలు నానాటికి తెగిపోతున్నాయని చెప్పవచ్చు. నేటి సమాజంలో అటువంటి ఘటన ఒకటి ఉదాహరణగా చెప్పవచ్చు. స్థానిక మండల పరిధిలో ని ఛత్రం గ్రామంలో ఉన్న తులసి దామ వృద్ధాశ్రమంలో కర్ణాటక రాష్ట్రం పావగడ తాలూకా మాచ రాజానహళ్లి గ్రామానికి చెందిన రత్నయ్య(76) గురువారం తెల్లవారుజామున మరణించారు. గత నాలుగు సంవత్సరాల క్రితం మాచరాజనహళ్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు రత్నయ్య అనే వృద్ధుడిని తీసుకొని వచ్చి వృద్ధాశ్రమం లో వదిలివెళ్లారని, రత్నయ్య కు రాజేష్ అనే ఒక కుమారుడు కూడా ఉన్నారని వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు తిమ్మప్ప తెలిపారు. గతంలో రత్నయ్య ను కుమారుడు రాజేష్ నమ్మబలికి బెంగళూరు లో ఉన్న భూమి,ఇల్లు అమ్మి లక్షల రూపాయలను సొమ్ముచేసుకుని అనంతరం తండ్రి రత్నయ్య ను కొట్టి వేధించాడని రత్నయ్య తోటి వృద్ధులతో విషయం తెలిపారని తిమ్మప్ప తెలిపారు. రత్నయ్య మరణ వార్త కుమారునికి, అదేవిధంగా బంధువులకు తెలిపినప్పటికీ అంత్యక్రియలకు వారు రాకపోవడంతో గురువారం సాయంత్రం మానవత్వం తో ఆశ్రమ వ్యవస్థాపకులు తిమ్మప్ప ఆశ్రమం లోని వృద్ధులతో కలసి రత్నయ్యకు అంత్యక్రియలు నిర్వహించారు.

# కాలనీలో మౌలిక వసతులు వసతులు కల్పించాలని నిరసన

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని 34 వార్డు పరిధిలో గత ప్రభుత్వ హయాంలో విడిపోదు లు ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారని ఆ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆర్ సి పి నాయకులు కాలనీవాసులు నిరసనకు దిగారు. ఏడాదికాలంగా తాము ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని వెంటనే మా కాలనీలో వసతులు కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఇంకా చాలా మంది మీ పేరులో ఉన్నారని వారికి ఇంటి స్థలాలతో పాటు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌సిపి నాయకులు నాగన్న, స్వప్న ,సుగుణమ్మ , అరుణ్, రాజు, నరసమ్మ, కాలనీ వాసులు పాల్గొన్నారు.






## అర్హులైన వారికి రెండు సెంట్లు స్థలం మంజూరు చేయాలి

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని గజల్ రెడ్డిపల్లి లో గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కాలనీ వాసులతో అర్హత నమోదు పత్రాలు స్వీకరించారు. సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టణాల్లో అర్హులకు రెండు సెంట్లు స్థలం, గ్రామాలలో మూడు సెంట్లు స్థలం మంజూరు చేస్తామని పేర్కొన్నారు అన్నారు. అర్హత కలిగిన వారి నుండి అర్హత పత్రాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 3న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పవన్, లియాకత్ అలీ, మధు, మహేంద్ర, మహేష్ నాయక్, శోభారాణి, భవాని తదితరులు పాల్గొన్నారు

## భాష్యం పాఠశాల విజయోత్సవ ర్యాలీ



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని డి బి కాలనీ లో గల భాష్యం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.జేఈఈ మెయిన్ సెషన్-1 లో ఆంధ్రప్రదేశ్ నుండి భాష్యం విద్యార్థిని సాయి మనోజ్ఞ గుత్తికొండ 100 శాతం తో విజయాన్ని పురస్కరించుకొని హిందూపురం భాష్యం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పురం లోని ప్రధాన కూడళ్లలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. విద్యార్థినినీ భాష్యం సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ,వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు, సీఈవో అనిల్ కుమార్ జెడ్ ఈవో రవివర్మలు అభినందించారు. ర్యాలీలో విద్యార్థులతో పాటు , ప్రిన్సిపల్ అశోక్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ మూర్తి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మడకశిర అప్ గ్రేడ్ సీఐ రాగిరి రామయ్యపై వేటు

### ఆరోపణలపై విచారణ జరిపించి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పి



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర అప్ గ్రేడ్ సిఐ రాగిరి రామయ్యను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఓ కేసు విషయంలో పోలీసు స్టేషన్ కు వెళ్లిన ఒంటరి మహిళను లోపలికి పిలిపించుకుని అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధిత మహిళ పుట్టపర్తిలో ఎస్పీ రత్నను కలిసి గోడు వెళ్ళబోసుకున్నారు. సంబంధం లేని కేసులో పదేపదే పోలీసు స్టేషన్ కు పిలిపించుకుని మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఎస్పీ దృష్టికి రావడంతో ఎస్పీ ఈ ఘటనను తీవ్రంగా పరిగణించారు. తక్షణమే సిఐను విఆర్ కు పంపించి నివేదికను డిఐజికి అందజేశారు. గతంలోనూ రాగిరి రామయ్య పై పలు ఆరోపణలు రావడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధిత మహిళ స్వయంగా ఎస్పీని కలవడంతో సీఐ రామయ్య పై వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపించి సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆది నుంచి ఎక్కడ విధుల్లో ఉన్నా సిఐ రామయ్య స్టేషన్ కు వచ్చే వారిపట్ల దురుసుతనంగా వ్యవహరించడం, తాను చెప్పినట్లు నడుచుకోకపోతే ఇబ్బందులు తప్పవని హెచ్చరించడం, మాట వినని వారిపై అక్రమ కేసులు బనాయించి లోపలికి వేశారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే మడకశిర నియోజకవర్గం టిడిపల్లి తండాకు చెందిన గాయత్రి అనే మహిళ మహిళల పట్ల సిఐ రామయ్య అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని, విచారణ జరిపించాలని ఎస్పీని కలిసి స్వయంగా విన్నవించుకున్నారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు విచారణ జరిపించి సిఐ పై వేటు వేశారు.